# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 12-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:181 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## సైన్యం చేతికి శాంతిభద్రతలు

రాజకీయ నేతల అవినీతికి వ్యతిరేకంగా, పారదర్శకత లోపించిందంటూ యువత (జెన్-జడ్) చేసిన చారిత్రాత్మక ఆందోళనలతో కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం కుప్పకూలిన నేపాల్‌లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఈ ఆందోళనలకు వెన్నుదన్నుగా నిలిచిన ఖాట్మండు మేయర్, ప్రముఖ రాపర్ బలేంద్ర షా (బలేన్) దేశంలో ఏర్పడబోయే మధ్యంతర ప్రభుత్వానికి మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కర్కీ నాయకత్వం వహించాలని సూచించారు. ఈ కీలక సమయంలో యువత సంయమనం పాటించాలని, తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.



### ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ
# ఓట్ల చోరీ

- ఉపరాష్ట్రపతి ఎన్నికలో బీజేపీ ఓట్లు దొంగిలించిందన్న రాహుల్
- 'ఓట్ల దొంగ' గద్దె దిగాలంటూ తీవ్ర వ్యాఖ్యలు
- 'ఇండియా' కూటమిలో కలకలం రేపిన క్రాస్ ఓటింగ్
- కూటమి అభ్యర్థికి ఊహించిన దానికంటే తక్కువ ఓట్లు

న్యూఢిల్లీ,సెప్టెంబర్11,(నిజం చెపుతాం)

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లోనూ బీజేపీ ఓట్లను దొంగిలించిందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దేశవ్యాప్తంగా బీజేపీ ఇదే పని చేస్తోందని, 'ఓట్ల దొంగ' వెంటనే గద్దె దిగాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో 'ఇండియా' కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంపై మీడియా అడిగిన ప్రశ్నకు ఈ విధంగా స్పందించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌కు అనుకూలంగా 'ఇండియా' కూటమికి చెందిన పలువురు ఎంపీలు ఓటు వేయడం రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. కూటమి ఉమ్మడి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి అనుకున్న దానికంటే తక్కువ ఓట్లు రావడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అసంతృప్తితో ఉంది.

### రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్ట్ లను
# చేపట్టాలి

## - రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై సీఎం సమీక్ష

- వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలి
- భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి
- రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను అధికారులకు వివరించారు
- వీటన్నింటి పై నిర్దుష్ట ప్రణాళికలతో కేంద్రంతో సమన్వయంతో ముందుకు వెళ్దాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్11,(నిజం చెపుతాం)

తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై కమాండ్ కంట్రోల్ సెంటర్లో రైల్వే ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై దక్షిణ మధ్య రైల్వే అధికారులతో రేవంత్ రెడ్డి చర్చించారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్( పనులను వీలైనంత త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనను, అదే విధంగా రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను అధికారులకు వివరించారు. శంషాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ కోసం కొత్తగా రైల్వే కనెక్టివిటీ అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రస్తుతం ఉన్న రైల్వే లైన్ తో పోలిస్తే కొత్త లైన్ తో దూరం కూడా తగ్గుతుందన్నారు. వీటన్నింటి పై నిర్దుష్ట ప్రణాళికలతో కేంద్రంతో సమన్వయంతో ముందుకు వెళ్దామని సూచించారు.



### తెలంగాణలో నాలుగు రోజుల పాటు
# భారీ వర్షాలు

- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో రేపు, ఎల్లుండి వర్షాలు
- నాలుగు రోజుల పాటు హైదరాబాద్‌లో వర్షం కురిసే అవకాశం

హైదరాబాద్,సెప్టెంబర్11,(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, రానున్న నాలుగు రోజులు హైదరాబాద్‌లోనూ వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈరోజు ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

### రష్యా సైన్యంలో చేరవద్దని భారతీయులకు
# కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక

- ఉద్యోగాల పేరుతో మోసగించి యుద్ధరంగంలోకి పంపుతున్నారని ఆరోపణలు
- ఉక్రెయిన్ యుద్ధ క్షేత్రంలో చిక్కుకున్న ఇద్దరు భారతీయుల ఆవేదన
- తమలాగే మరో 13 మంది ఉన్నారని బాధితుల వెల్లడి
- ఈ వ్యవహారంపై రష్యా అధికారులతో చర్చలు జరిపిన భారత్
- ష్యా సైన్యంలో చేరితే ప్రాణాలకే ప్రమాదం



సెప్టెంబర్11,(నిజం చెపుతాం)


రష్యా సైన్యంలో చేరవద్దని భారత పౌరులను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా హెచ్చరించింది. కొందరు భారతీయులను ఉద్యోగాల పేరుతో మభ్యపెట్టి, బలవంతంగా ఉక్రెయిన్‌తో యుద్ధంలోకి పంపుతున్నారన్న వార్తల నేపథ్యంలో ఈ కీలక సూచనలు చేసింది. ఇలాంటి మోసపూరిత ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఉద్యోగాల పేరుతో రష్యాకు వెళ్లిన తమను నిర్మాణ రంగంలో పని అని చెప్పి, నేరుగా యుద్ధరంగంలోకి పంపారని ఇద్దరు భారతీయులు ఆరోపించినట్లు ఓ ప్రముఖ పత్రికలో కథనం ప్రచురితమైంది. ప్రస్తుతం వారు రష్యా అధీనంలో ఉన్న తూర్పు ఉక్రెయిన్‌లోని డొనెట్స్క్ ప్రాంతంలోని సెలిడోవ్ పట్టణం నుంచి ఫోన్‌లో మాట్లాడినట్లు ఆ కథనం పేర్కొంది. తమలాగే మరో 13 మంది భారతీయులు అక్కడ చిక్కుకుపోయి ఉన్నారని వారు వాపోయారు. ఆరు నెలల క్రితం స్టూడెంట్ లేదా విజిటర్ వీసాలపై రష్యాకు వచ్చిన తమను ఓ ఏజెంట్ మోసం చేశాడని వారు ఆరోపించారు.

### ఏపీ యువతకు ఉచిత శిక్షణతో
# ఉద్యోగాలు

- సీడాప్, డీడీయూ-జీకేవై ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం
- శిక్షణ సమయంలో ఉచితంగా భోజనం, హాస్టల్ వసతి కల్పన
- కోర్సు పూర్తిచేశాక ప్రముఖ కంపెనీలలో ఉద్యోగావకాశాలు

అమరావతి,సెప్టెంబర్11,(నిజం చెపుతాం)

ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి అవకాశం కల్పిస్తోంది. చదువు పూర్తయి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారికి ఉచితంగా నైపుణ్య శిక్షణనిచ్చి, ప్రముఖ కంపెనీలలో ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్ ఏపీ), దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూ-జీకేవై) ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి.




### యువత నమ్మకాన్ని..
# కాంగ్రెస్ వమ్ముజేసింది

- దొంగలెవరో తేల్చాలి..
- గ్రూప్-1 పోస్టులను అమ్ముకోవడం ద్వారా వేలాది మంది నిరుద్యోగ యువత ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది
- రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో ఉద్యోగాలను అంగట్లో వేలం వేసింది
- పోస్టుల కోసం కోట్లాది రూపాయలు చేతులు మారాయి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు



హైదరాబాద్,సెప్టెంబర్11,(నిజం చెపుతాం)

బీఆర్ఎస్ వర్కింగ్ (ప్రెసిడెంట్ కెటి రామారావు) గురువారం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గ్రూప్-1 పోస్టులను అమ్ముకోవడం ద్వారా తెలంగాణలోని వేలాది మంది నిరుద్యోగ యువత ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం భారీ మొత్తంలో డబ్బు డిమాండ్ చేశారని విద్యార్థులు చేస్తున్న ఆరోపణలను ఉటంకిస్తూ మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో ఉద్యోగాలను అంగట్లో వేలం వేసింది. తద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ, తమ విలువైన సమయాన్ని, తల్లిదండ్రుల కష్టార్జిత వనరులను పెట్టుబడిగా పెట్టిన లక్షలాది మంది అభ్యర్థుల ఆశలను వమ్ము చేసిందని కేటీఆర్ అన్నారు.

### పౌరసేవల కోసం జీహెచ్ఎంసీ సరికొత్త
# వాట్సప్ చాట్‌బాట్

- వాట్సప్‌లోనే ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ చెల్లింపులు
- ఫిర్యాదులు చేస్తే నేరుగా సంబంధిత అధికారికి సమాచారం

హైదరాబాద్,సెప్టెంబర్11,(నిజం చెపుతాం)

హైదరాబాద్ నగరవాసులకు జీహెచ్ఎంసీ సేవలు ఇకపై మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి. పౌరులు తమ స్మార్ట్‌ఫోన్‌లోని వాట్సప్ ద్వారానే ఫిర్యాదులు చేయడం, పన్నులు చెల్లించడం వంటి పనులను చక్కబెట్టుకునేలా సరికొత్త వ్యవస్థను జీహెచ్ఎంసీ సిద్ధం చేస్తోంది. ఇందుకోసం కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత వాట్సప్ చాట్‌బాట్‌ను త్వరలోనే ప్రారంభించనుంది. ఈ చాట్‌బాట్ ద్వారా పౌరులు తమ సమస్యలను సులభంగా ఫిర్యాదు చేయవచ్చు. వాట్సప్‌లో ఫిర్యాదు నమోదు చేయగానే, ఆ సమాచారం నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుంది.




### భారత్-నేపాల్ సరిహద్దులో
# హై అలర్ట్..

- నేపాల్‌లో అల్లర్ల నడుమ జైళ్ల నుంచి తప్పించుకున్న ఖైదీలు
- భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించగా భగ్నం చేసిన ఎస్ఎస్‌బీ





నేపాల్‌లో నెలకొన్న అశాంతిని ఆసరాగా చేసుకుని అక్కడి జైళ్ల నుంచి తప్పించుకున్న ఖైదీలు భారత్‌లోకి ప్రవేశించేందుకు చేసిన యత్నాలను సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) బలగాలు భగ్నం చేశాయి. దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన 30 మంది నేపాలీ ఖైదీలను ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సరిహద్దుల్లో అదుపులోకి తీసుకున్నాయి. ఈ పరిణామంతో కేంద్ర భద్రతా ఏజెన్సీలు భారత్-నేపాల్ సరిహద్దులో హై అలర్ట్ ప్రకటించాయి.

### ఖతార్ పై
# ఇజ్రాయెల్ దాడి

- అక్టోబర్ 7 నాటి దాడులను అమెరికా ట్విన్ టవర్స్ దాడితో పోల్చిన ఇజ్రాయెల్ పీఎం
- అమెరికా ఉగ్రవాదులను వేటాడినట్లే తామూ దాడులు చేస్తున్నామని వివరణ

సెప్టెంబర్11,(నిజం చెపుతాం)



ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ దాడి చేయడంపై పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. అయితే, ఈ దాడిని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. హమాస్ ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. అక్టోబర్ 7న తమ భూభాగంపై హమాస్ ఉగ్రవాదులు చేసిన దాడిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోలుస్తూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

# పద్మశాలి కళాకారులకు సన్మానం చేసిన అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు





సంస్థాన్ నారాయణపురం,పుట్టపాక,సెప్టెంబర్ 11,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు,పుట్టపాక గ్రామానికి విచ్చేసి చేనేత జాతీయ అవార్డు గ్రహీతలు గజం నర్మదా నరేందర్,గూడ పవన్ ల ఇంటికి వెళ్లి,వారితో సమావేశమై వారిని శాలువాతో సత్కరించినారు.తదనంతరం పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ వద్దకు విచ్చేసి,కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డు గ్రహీతలు సామల భాస్కర్,కొలను శంకర్,లను శాలువాతో సత్కరించినారు.అదేవిధంగా పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినారు.ఈయొక్క కార్యక్రమానికి పద్మశ్రీ గజం గోవర్ధన్,జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్,ఆర్డీవో శేఖర్ రెడ్డి,డివో రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మార్వో,ఎంపిడిఓ ప్రమోద్ కుమార్,సిడివో రమాకాంత్,గ్రామ కార్యదర్శి,పద్మశాలి సంఘం అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,జాతీయ అవార్డు గ్రహీతలు, గ్రామ చేనేత ప్రముఖులు,చేనేత కళాకారులు, తదితరులు,పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి






**- డి.కృష్ణయ్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి.రజని ఆదేశాలను సారం గురువారం వనపర్తి జిల్లాలోని లిటిల్ బర్డ్స్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, ఫోక్సో చట్టం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహా కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

# రేషన్ కార్డ్స్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..





రామగుండం సెప్టెంబర్ 11, (నిజం న్యూస్) అంతర్గాం మండలం పొట్యాల గ్రామంలో..రేషన్ కార్డ్స్,కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశానుసారం,వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా.. హాజరై,గ్రామ ప్రజలతో కలిసి,మాట్లాడారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రేషన్ కార్డ్స్,200 యూనిట్ల కరెంటు ఫ్రీ,రైతు రుణమాఫీ రెండు లక్షలు,రెండు మండలాలకు సాగునీరు,తాగునీరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం వల్ల నిరుపేదలకు గృహ సౌకర్యం లభిస్తోందని,అర్హులైన కుటుంబానికి శాశ్వత నివాసం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.పేదల కలల్ని నిజం చేసే దిశగా..కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని,ఇల్లు అనేది కేవలం ఒక గోడలతో కూడిన స్థలం మాత్రమే కాకుండా..కుటుంబానికి భద్రత,భవిష్యత్తుకు పునాది అని అన్నారు. అదేవిధంగా..రామగుండం ఎమ్మెల్యే నాయకత్వంలో..ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని,అంతర్గాం మండల ప్రజల సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి కొనసాగుతుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా, లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి,మనాలి ఠాకూర్ కి,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో.. రెవెన్యూ,మండల పరిషత్,పోలీస్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటవీ అమరవీరులకు జోహార్లు..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం సెప్టెంబర్ 11,( నిజం న్యూస్)అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ.. నివాళులు అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో.. అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన,అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో.. పాల్గొన్నారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అటవి శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి స్కూల్ కి కుర్చీలు సంబంధిత వస్తువుల బహుకరణ.



గార్ల, సెప్టెంబర్ 11, నిజం న్యూస్:- గార్ల మండలం ముత్తి తండా అంగన్వాడి స్కూల్ కు రూన్ వాల్ వీరన్న సహకారంతో స్నేహితుడు అయిన నూతల పాటి సంపత్ కు స్కూల్ సదుపాయాల గురించి వివరించగా దాత నూతలపాటి సంపత్ (పుల్లూరు) ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చి పిల్లల కోసం కుర్చీలు, పలకలు,బోర్డు, మరియు బలపములు మొదలైన వస్తువులు చాతనైన మేరకు, గిరిజన సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11న అందించడం జరిగింది. సంపత్ జీవనోపాధి కోసం విదేశాల్లో పనులు చేస్తున్న సంపత్ కు ముత్తి తండా గ్రామ ప్రజలు మరియు అంగన్వాడీ టీచర్, ఆయాలు సంపత్ కు కృతజ్ఞతలు తెలిపారు.అంగన్వాడి టీచర్ పార్వతి, ఆయా చంద్రావతి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్, రునువాల్ వీరన్న మరియు గర్భిణీలు,బాలింతలు,పిల్లలు గ్రామ పెద్దలు బానోతు బద్రునాయక్, రూన్ వాల్ రాజేష్ ,మమత,రజిని,బిందు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం నియోజకవర్గం కన్వీనర్‌గా దేవోజు మహేష్ చారి



జడ్చర్ల సెప్టెంబర్11(నిజంచెపుతాం) నియోజకవర్గ స్థాయిలో విశ్వకర్మలను ఐక్యం చేస్తాం.రానున్న స్థానిక సంస్థల్లో విశ్వకర్మల సత్తా చాటుతాం - దేవోజు మహేష్ ఆచారి విశ్వకర్మల సాంస్కృతిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక స్వావలంభనే లక్ష్యంగా కృషి చేస్తున్న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ రాష్ట్రవ్యాప్తంగా కార్యవర్గాన్ని బలోపేతం చేసే దిశగా బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన స్థానిక సంస్థల్లో పోటీ చేయనున్న విశ్వకర్మలకు విశ్వకర్మ రాజకీయ శిక్షణ తరగతులు కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఫౌండర్ %చీఫ్ విశ్వనాథుల పుష్పగిరి దేవోజు మహేష్ చారిని జడ్చర్ల నియోజకవర్గ కన్వీనర్ గా నియమించారు. విశ్వకర్మలు రాజ్యాధికారం సాధించేందుకు గ్రామస్థాయి నుండి బలోపేతం కావాల్సిన సమయం ఆసన్నమయ్యిందని, రానున్న స్థానిక సంస్థల్లో పోటీ చేసి క్షేత్ర స్థాయిలో పట్టు సాధించాల్సిన అవసరం ఉందని, ఆ అనివార్యతను గుర్తించి విశ్వకర్మ నాయకత్వాన్ని గుర్తించడంలో భాగంగానే నియోజకవర్గాల వారీగా కన్వీనర్ల నియామకం చేపడుతున్నట్లు విశ్వనాథుల పుష్పగిరి తెలియజేశారు. దేవోజు మహేష్ నిబద్ధత కలిగిన నాయకుడని, తన ఆధ్వర్యంలో నియోజకవర్గవ్యాప్తంగా విశ్వకర్మల కోసం చేపడతాడనే నమ్మకంతో ఈ నియామకం చేపట్టినట్లు పుష్పగిరి తెలియజేశారు.అనంతరం దేవోజు మహేష్ మాట్లాడుతూ ఆకలి చావులు ఆత్మహత్యలతో కునారిల్లుతోన్న విశ్వకర్మ జాతిని చైతన్యం చేసేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తోన్న విశ్వనాథుల పుష్పగిరి బాటలో నడిచేందుకు దక్కిన అవకాశంగా ఈ నియామకాన్ని భావిస్తున్నామని, సెప్టెంబర్ 17 నుండి ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వరకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చేపడుతున్న 1500 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, తనపై నమ్మకంతో నియోజకవర్గ కన్వీనర్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ జాతీయ కమిటీ సభ్యులు సొల్లేటి ప్రభాకరాచారి, పొలిటికల్ అనలిస్ట్ బి.జె.డి స్థపతి, చామకూర రాజు, విశ్వప్రకాశ్ ఆచారి, బాణాల ద్రోణాచారి, తంగెళ్లపల్లి కనకాచారితదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు జిల్లా విద్యాశాఖాధికారి చే సన్మానం



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 11 (నిజం న్యూస్) గురువారం రోజు హైదరాబాద్ లోని శిల్పకళావేదిక లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన మహబూబాబాద్ జిల్లా కంకరబోడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు ఆర్ సునీత ను జిల్లావిద్యాశాఖాధికారి దక్షిణామూర్తి గారు సన్మానించారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకోవడం గర్వకారణమని ప్రశంసిస్తూ ఇది ప్రతిభ కు దక్కిన గౌరవమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఈఓ తో పాటుగా జి ఇ సి ఓ విజయ కుమారి , క్వాలిటీ కోఆర్డినేట్ చంద్రశేఖర్ ఆజాద్ , డి ఎస్ ఓ అప్పారావు పాల్గొని అభినందించారు.

# సహకార,వ్యవసాయ శాఖ సమన్వయంతో సహకార సంఘాల ద్వారా ఎరువుల పంపిణీ

**- ఎరువులను రైతుల ఇంటింటికి సరాపార చేస్తాం**

**- జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల.**



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్,11 (నిజం న్యూస్) గురువారం జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, లతో కలిసి జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జిల్లాలో యూరియా సరఫరా (పంపిణీ) పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించడం కోసం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, వ్యవసాయ, సహకార, అన్ని విభాగాలతో జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని (18) మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిశీలిస్తూ నివేదికలు కోరుచూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా రైతులను కలుస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ఉన్నారని, ప్రస్తుతం అందిస్తున్న యూరియా వచ్చే యూరియా వివరాలను క్షుణ్ణ వారిగా రైతులకు సమాచారం అందిస్తూ ఉన్నారని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు జిల్లాలో (44) యూరియా అమ్మకాల కేంద్రాలు , (20) రైతు వేదికల ద్వారా మొత్తం (64) కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మరో (10) కేంద్రాల నిర్వహణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో ఇప్పటికే రెండు కేంద్రాలకు లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందన్నారు ప్రతి 2500 ఎకరాలకు ఒక ఎరువుల అమ్మకాల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకే అమ్మకాలను కొనసాగించడం జరుగుతుందని,గతంలో ఎరువుల సరఫరా పంపిణీ సంఘం యొక్క ముఖ్య కేంద్రాలలో మాత్రమే పంపిణీ చేయబడేదని, అందువల్ల రైతులు అనేక ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేదని ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ సెల్స్ పాయింట్ల వికేంద్రీకరణ వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అదనంగా ఎరువుల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయమని ఆదేశించడం వలన (74) కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం ద్వారా రైతుల సమయము వృథా కాకుండా ఉంటుందని అందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 347 మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘాల ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు రైతులు భవిష్యత్తులో యూరియా దొరకదనే అసత్య ప్రచారాలను నమ్మి అవసరానికి మించి గృహాలలో యూరియాను నిలువల ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, రైతుల అవసరానికి అనుగుణంగా యూరియా సరఫరా చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఎం.విజయనిర్మల మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మూడు లక్షల 70 వేల ఎకరాలలో పంట సాగు చేయడం జరిగిందని, మొత్తం నాలుగు లక్షల 20వేల ఎకరాల పంట ఈ ఖరీఫ్ కాలంలో సాగు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ యొక్క పాస్ బుక్ ఆధార్ కార్డు, జిరాక్స్ ప్రతులను తీసుకొని కేంద్రానికి రావాల్సిందిగా కోరారు కావున జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని నిరంతరం యూరియా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని ఆమె తెలిపారు.కలెక్టర్ హైదరాబాదులోని ప్రధాన కార్యాలయం తో నిత్యం అందుబాటులో ఉంటూ జిల్లాకు అధిక యూరియా కోటా కోసం కృషి చేస్తూ అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఆమె అన్నారు.

# అటవీశాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**- కొత్తగూడ మండలంలో ర్యాలీ నిర్వహణ**

కొత్తగూడ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 11 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ రేంజ్ అటవీశాఖ ఆధ్వర్యంలో అటవీశాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు.అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ% అటవీ రక్షణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని, వారి బాటలో నడుస్తూ అటవీ సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారుర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



## సేవా తరుణి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

తొర్రూరు సెప్టెంబర్ 11(నిజం చెప్పుతాం) లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, సేవా తరుణి క్లబ్ నుంచి మల్టిపుల్ లో అవార్డు పొందిన పి జెడ్ సి లయన్ రేవూరి శ్రీదేవి, డిస్టిక్ గ్యాట్ లీడర్ లయన్ తుమ్మేటి వెంకట్ రెడ్డి, తొర్రూర్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ చిదిరాల నవీన్, డిస్టిక్ 320 నుండి నేషనల్ శ్రీ శక్తి ఉమెన్ ఎంపవర్మెంట్ కు సెలెక్ట్ అయిన లయన్ డాక్టర్ వేలూరు శారద, డాక్టర్ ఎస్. నాగవాణి,రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సేవా తరుణ్ సభ్యులు లయన్ అరుణ, లయన్ సబిత, లయన్ అనుపమ రెడ్డి లను సన్మాన పత్రం,షీల్డ్ అందజేసి శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పిడిజిలు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లక్ష్మీ నరసింహారావు లు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు. సేవా తరుణి సేవలు అభినందనీయమన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంఈఓలు మహంకాళి బుచ్చయ్య, బుదారపు శ్రీనివాస్, లయన్ వెంకట్ రెడ్డి, లయన్ శారద, లయన్ నాగమణి, లయన్ రేవూరి వెంకన్న, లయన్ డాక్టర్ కిరణ్ కుమార్, లయన్ దామెర సతీష్, లయన్ నవీన్, సేవా తరుణి క్లబ్ ట్రెజరర్ లయన్ వేముల మంజుల, లయన్ రేణుక రెడ్డి, సేవా తరుణి బృందం తదితరులు పాల్గొన్నారు.సన్మానం

## పిచర గ్రామంలో కేంద్ర బృందం పర్యటన

వేలేరు సెప్టెంబర్ 11(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలములోని పిచర గ్రామములో ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తరప్రదేశ్ కేంద్ర బృందం ఈ సమావేశానికి హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలలో గ్రామీణ అభివృద్ధి పారిశుద్ధ్యం, జాతీయ ఉపాధి హామీ పనుల గురించి, అంగన్వాడి కేంద్రాల పనితీరును సందర్శించి, గర్భిణీ స్త్రీల పోషక పోషకాహారం గురించి, పిల్లల యొక్క ఆట బొమ్మల వస్తువుల గురించి వారి యొక్క భోజనాల ఆహార నియమాలను ఇందిరా క్రాంతి పథకంలో మహిళా సంఘాలకు స్వయం సహాయక బృందాలకు ప్రవేశపెడుతున్న శ్రీనిధి,బ్యాంకు లింకేజీ, ఇందిరమ్మ లోన్,సిసిఎల్ లోన్ గురించి అడిగి తెలుసుకున్నారు, అంతేకాకుండా ఆరోగ్యశ్రీలో ప్రవేశపెడుతున్న పథకాల గురించి తాసిల్దార్ కార్యాలయంలో ప్రవేశ పెడుతున్న భూభారతిలో సాదబైనామ మ్యూటేషన్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది,ఇక్కడ యొక్క పథకాలు చాలా భేస్ గా ఉ



న్నాయని కేంద్ర బృందం తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అజ్మీర కోమి, ఏపీవో విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి కవిత,ఏఈఓ విజయ్, ఐకెపి ఎపిఎం అనిత సి సి సతీష్,అంగన్వాడి సూపర్వైజర్ విజయ,పోలీస్ బృందం,విఆర్ఏ నర్సింహులు,పిచర గ్రామ కార్యదర్శి రాజు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు ఆశ కార్యకర్తలు,తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్

**- ఐడి క్రియేట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**



మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్, సెప్టెంబర్,11 (నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారి కేవీ పవన్ కుమార్ కథనం ప్రకారం తేది: 10-09-2025, రోజున ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ౦84926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసి ఐ డి ఓ సి లోని సిబ్బందికి వాట్సప్ మెసేజ్ లు చేసినారని, ఈ చర్య వలన జిల్లా పరిపాలనా విధానానికి ఇబ్బందికరంగా ఉంటుందని,౦84926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కేవీ పవన్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

## ఎన్ టి పి సి,టీ ఎస్ ఎన్ పి డీ సీ ఎల్ సబ్ ఇంజనీర్ కు లెటర్ అందజేసిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్

రామగుండం సెప్టెంబర్ 11, (నిజం న్యూస్) రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ మేడిపల్లి గ్రామంలో.. హనుమాన్ గుడి వద్ద విద్యుత్ లైన్ ప్రమాద కరంగా ఉండడంతో.. విద్యుత్ లైన్ అక్కడి నుండి,పక్కకు మార్చాలని,టీ ఎస్ ఎన్పీడీసీఎల్ ఏఈ ని కోరడం జరిగిందని మల్లేష్ తెలిపారు.అనంతరం ఒకటవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ... మేడిపల్లి గ్రామంలో.. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచనల మేరకు, హనుమాన్ గుడి ఎదురుగా ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని,



మరియు గ్రామ ప్రజలందరూ..కలసి ధ్వజ స్తంభం ఏర్పాటు కోసం ఆలోచన చేసుకోవడం జరిగిందని గుడి దగ్గరలో.. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ పరిస్థితిని గ్రామ ప్రజలు నాకు తెలపడం జరిగిందని,నేను రామగుండం ఎమ్మెల్యేకి,మేడిపల్లి ప్రజల సమస్య తెలపడంతో ఎమ్మెల్యే టీ ఎస్ ఎన్ పి డీ సీ ఎల్ అధికారులకు కలవ వలసిందిగా..నాకు సూచన చేయగా,గురువారం రోజున ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, ఎన్టిపిసి ఇందిరమ్మ కాలనీలోని,టీ ఎస్ ఎన్ పి డీ సీ ఎల్ కార్యాలయంలో..సబ్ ఇంజనీర్ కి,మా మేడిపల్లి సమస్య యొక్క లెటర్ అందజేయడం జరిగింది.సబ్ ఇంజనీర్ నేను ఇచ్చిన లెటర్ పై సానుకూలంగా స్పందించి,పై అధికారులతో మాట్లాడి తొందరలోనే మా సమస్య పరిష్కారం చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని,మా సమస్య పరిష్కారం కొరకు నాకు సూచన చేసిన మార్గదర్శకులు అభివృద్ధి ప్రదాత రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి మరియు టీ ఎస్ ఎన్ పి డీ సీ ఎల్ అధికారులకు,మా మేడిపల్లి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో..ఒకటోవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరం లోని శిల్పారామం లో మహబూబ్ నగర్ కార్పోరేషన్ లో పనిచేస్తున్న 400 మంది పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్లు మరియు యూనిఫాం లను జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరంతా కష్టపడి పనిచేస్తున్నందుకే మహబూబ్ నగర్ పరిశుభ్రంగా ఉందన్నారు. గతంలో మహబూబ్ నగర్ మున్సిపాలిటీ గా ఉండేదని, ఇప్పుడు కార్పోరేషన్ గా అభివృద్ధి చెందిందని మనందరిపైన బాధ్యత మరింత పెరిగిందన్నారు. మీ సమస్యలను పరిష్కరిస్తామని,మీ అందరికి కూడా ఆరోగ్య భీమా గురించి అధికారులతో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి మాట్లాడుతూ మీరు పట్టణంలోని ప్రతి కాలనీలను శుభ్రం చేయడం వల్లనే మహబూబ్ నగర్ నగరం అంతాకూడా పరిశుభ్రంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయాన్ని తనిఖీ





**- జోగులాంబ జోన్ -7 డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ ఐపీఎస్.**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**
**- రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)గురువారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా వనపర్తి పోలీసుకార్యాలయాన్ని జోగులాంబ జోన్ -7 డిఐజి శ్రీ ఎల్.ఎస్.చౌహన్ ఐపీఎస్ తనిఖీ చేసి కార్యాలయం పరిసరాలను పరిశీలించారు. ముందుగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.డిఐజి కి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ విభాగాలు అయిన ఎస్బి, డిసిఆర్బి రికార్డులను, ఎ- సెక్షన్, బి-సెక్షన్ విభాగాల రికార్డులను, హెడ్ క్వార్టర్స్ కు సంభందించిన ప్లాటూన్ రికార్డ్స్, అడ్మిన్ స్టోరీ రికార్డ్స్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ (ఆయుధాల) రికార్డ్స్ లను, ఏంటి సెక్షన్ రికార్డ్స్, హెూం గార్డ్స్ రిజిష్టర్ లను మరియు డాగ్ స్క్వాడ్ రికార్డులను మరియు రిజిస్టర్ లను పరిశీలించి రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు.ఈ సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో విభాగాల సిబ్బంది పని తీరును జిల్లా ఎస్పీ డిఐజి కి వివరించారు.ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ..పోలీసు సిబ్బంది సర్వీస్ కు సంబందించి వచ్చే విన్నపాల ఉన్నతాధికారుల ఆదేశాల పై ఎప్పటికపుడు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా పోలీస్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించే దిశగా సిబ్బందిని కేటాయించి పరిష్కరించాలని సూచించారు. విపిఓ విధానాన్ని తప్పకుండా అమలు చేయాలని వారంలో రెండుసార్లు గ్రామాలను సందర్శిస్తూ గ్రామాలలో జరుగు అసాంఘిక కార్యకలాపాల పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలపై డి.ఐ.జి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయ ఏ,ఓ సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, సిసిఎస్ సీఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు,జిల్లా పోలీసుకార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం..

**- చాకచక్యంగా వ్యవహరించిన ఉంగ్లం తిరుమల్ మాజీ కౌన్సిలర్**

వనపర్తి మండలం రిపోర్టర్ 11 సెప్టెంబర్ (నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలోని వల్లభ నగర్ లో నేడు కుండపోతగా కురిసిన వర్షానికి విద్యుత్ స్తంభం ఒరిగి ప్రమాదానికి చేరువలో ఉన్న పరిస్థితిని గ్రహించి స్థానిక మాజీ కౌన్సిలర్ ఉంగ్ల%శీ% తిరుమల్ విద్యుత్ అధికారులను అప్రమంత్త%శీ% చేసి జెసిపి సాయంతో ప్రమాదానికి గురికాకుండా ప్రాథమిక%శీ%గా చర్యలు తీసుకొని ప్రమాదాన్ని నివారించడం జరిగింది. ఈ ప్రమాద పరిస్థితిని గ్రహించిన వార్డు ప్రజలు ఈ చర్యల ద్వారా



హర్షించడం జరిగింది.

## ఐ.ఎఫ్.టి.యు.రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి.

**-రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం.**

బయ్యారం:సెప్టెంబర్.11.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో సెప్టెంబర్ 13,14 తేదీలలో అమరవీరుల నగర్ లో జరగనున్న ఐఎఫ్ టియు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఇఫ్టూ రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం పిలుపునిచ్చారు. గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సుమారు నాలుగున్నర దశాబ్దాల కార్మికోద్యమ చరిత్ర కలిగిన ఐఎఫ్ టియు చారిత్రాత్మకమైన బలమైన కార్మికోద్యమాలను నిర్మించిందని,అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని, కార్మికవర్గ సమస్యలపై స్థానికంగానూ రాష్ట్ర స్థాయిలోనూ స్వతంత్ర పోరాటాలను చేపట్టి కార్మికులకు విజయాలను సాధించి పెట్టిన చరిత్ర ఇఫ్ట్ కు ఉందన్నారు.మరోవైపు ఐక్య కార్యాచరణ ఉద్యమాలలో చురుకైన పాత్రను పోషించి,పలురకాల రంగాల్లోకి విస్తరించిందని,ఈ క్రమంలో త్యాగాలు,బలిదానాలను చేస్తూ రాజీలేని పోరాటాలు నిర్వహించిందని వారు పేర్కొన్నారు.90వ దశకంలో ప్రారంభమైన సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు ముందుకు వచ్చాయని,ఈ నేపథ్యంలో నూతన పారిశ్రామిక విధానం రూపొందించారని,ఫలితంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలలో మౌలిక మార్పులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకున్నదని,కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 44 రకాల కార్మిక చట్టాలలో 29 రకాల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని వారు విమర్శించారు.భారత రాజ్యాంగం ఆధారంగా వచ్చిన చట్టాలను ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను తుంగలో తొక్కి కనీస వేతనాలను సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాల్సిన



ప్రభుత్వాలే, వాటిని అమలు చేయకుండా, కార్పొరేట్ కంపెనీల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని వారు దుయ్యబట్టారు.అసమాన త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని దినం రద్దుకు కేంద్ర ప్రభుత్వం పూనుకొని కార్మికులకు తీరని ద్రోహం చేసిందని వారు విమర్శించారు.కార్మిక వర్గంలో సుమారు 43 కోట్ల మంది అసంఘటితరంగ కార్మికులకు ఎలాంటి చట్టాలు వర్తించక వెట్టిచాకిరి చేస్తున్నారని,బీడీ,ఆటో అండ్ మోటార్,హమాలీలు,పంచాయతీ,మున్సిపల్,భవన నిర్మాణ,స్కీం వర్కర్ల పరిస్థితులు మరింత అధ్వానంగా ఉన్నాయని, స్కీం వర్కర్లను కార్మికులుగా ఉద్యోగులుగా గుర్తించనీ దయనీయ స్థితి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ శిక్షణా తరగతులలో కార్మికులు ఎదుర్కొంటున్న తక్షణ, దీర్ఘకాలిక సమస్యలపై మరిన్ని సమరశీల పోరాటాలకు సన్నద్ధం చేయటం కోసం తగిన ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని వారు అన్నారు.ఈ సమావేశంలో ఏనుగుల మురళి,కొదుమూరి నాగేశ్వరరావు,ఊకే శేషు,యాకూబ్ పాషా,నేతకాని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 44 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు ఒకటే తరగతి గది

డిండి సెప్టెంబర్ 11 నిజంచెపుతాం డిండి మండలం పెద్దతండ ప్రాథమిక పాఠశాలలో 44 మంది విద్యార్థులకు గాను ఇద్దరు టీచర్లు ఉన్నారు. కానీ ఒక్కటే తరగతి గది మాత్రమే ఉన్నది. పోయిన సంవత్సరం విద్యార్థులు తక్కువగా ఉన్నారని ఒక తరగతి గదిని అంగన్వాడికి ఇచ్చేసారు. 2025-26 సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య కాస్త పెరగడంతో ఆ అంగన్వాడికి ఇచ్చిన తరగతి గదిని తిరిగి తీసుకోవడానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఒకే తరగతి గదిలో విద్యార్థులకు విద్యను బోధించడం చాలా కష్టంగా ఉందని ఉపాధ్యాయులు వాపోతున్నారు.



# తుర్కపల్లి మండల కేంద్రంలోని రంగా కన్వెన్షన్ హాల్లో నిర్వహించే..

**- కల్లు గీత కార్మిక సంఘం మండల మహా సభను విజయవంతం చేయాలి.....**
**- కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు...**
**- మారగోని శ్రీ రాంమూర్తి గౌడ్..**



తుర్కపల్లి, సెప్టెంబర్ 11(నిజం చెపుతాం) :కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12 శుక్రవారం నాడు 11 గంటలకు తుర్కపల్లి మండల కేంద్రంలో గల రంగ శంకరయ్య గౌడ్ (రంగా కన్వెన్షన్ హాల్లో) జరిగే కల్లు గీత కార్మిక సంఘం 9 వ మండల మహా సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి గౌడ కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు మారగోని శ్రీ రాంమూర్తి గౌడ్ కల్లు గీత కార్మికులకు,గౌడ సోదరులకు విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైనా గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో సభ నిర్వహిస్తున్నామని ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా కల్లు గీత కార్మిక సంఘం రాష్ట ఉపాధ్యక్షుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి, బోలగాని జయరాములు గౌడ్ మరియు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగీర్ కృష్ణయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్ విచ్చేస్తున్నారని తెలిపారుఅత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ఇట్టి వృత్తిని గత్యంతరం లేని పరిస్థితులలో ప్రమాదం అని తెలిసిన తమ కుటుంబాల జీవనోపాధి కోసం గీత కార్మికులు కొనసాగిస్తున్నారని వారి సంక్షేమానికి హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం మన సంఘం ద్వారా అమరుల స్ఫూర్తితో గీత కార్మికులందరూ కద లాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఇప్పటికైనా గీత కార్మికుల సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించి వృత్తిని ఆధునికరించి వృత్తి చేస్తున్న అందరికీ కాటమయ్య రక్షణ కవచం అందించాలని ప్రతి గీత కార్మికుడికి వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలు అందించాలని. ప్రతి గీతా కార్మికుడికి ఉచితంగా మోటార్ సైకిల్ ఇవ్వాలని. ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణాలు అందించాలని. వృత్తిలో ప్రమాదానికి గురై మరణించిన సందర్భంలో ఎక్స్ గ్రేషియా 10 లక్షల రూపాయల కు పెంచాలని. వృత్తిలో గాయపడి మృతి చెందిన పెండింగ్ లో ఉన్న 710 మంది గీత కార్మికులకు రావలసిన 12 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు వెంటనే అందించాలని. రాష్ట్రంలోని వైన్ షాపులలో 25 శాతం షాపులను గీత కార్మికులకు కేటాయించి అట్టి షాపులను కల్లుగీత కార్మిక సొసైటీలకు అప్పగించాలనే డిమాండ్లతోనే సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ప్రతి ఒక్క గీతా కార్మికుడు సైనికుని వలె వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# పశువుల సంచారంతో భయపడుతున్న బందరు ప్రజలు

**- స్పందించని పోలీస్ శాఖ**
**- పట్టించుకోని నగర పాలక సంస్థ అధికారులు**
**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**



మచిలీపట్నం,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో పశువుల సంచారం రోజు రోజుకు ఒక సమస్యగా మారిపోతోంది.విచ్చల విడిగా సంచరిస్తున్న పశువులతో బందరు ప్రజలు భయపడుతున్నారు.ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల్లో సైతం ఎక్కడ చూసినా పశువుల సంచారమే కనిపిస్తోంది.పగలు,రాత్రి అన్న తేడా లేకుండా ఎప్పుడు చూసినా రోడ్లపైనే పశువులు తిష్ట వేస్తుండటం పెద్ద తల నొప్పిగా మారింది.గుంపు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి.ఇప్పటికే పట్టణంలో కుక్కల సంచారంతో భయ పడుతున్న పట్టణ ప్రజలకు ఇటీవల కాలంలో పశువుల సంచారం మరో తలనొప్పిగా మారింది.కుక్కలంటే సహజంగానే ఎవరైనా బెదరటం సహజం. కరిస్తే జరిగే పరిణామం ఏమిటో అందరికీ తెలిసిన విషయమే.కానీ ఆవులు,గేదెలు ఏమిచేస్తాయి,వాటికి భయ పడటం ఏమిటని ఎవరికైనా అనుమానం రావటం సహజం.వాస్తవంగా ఆవులు సాధు జంతువులు.పైగా హిందువులకు ఆరాధ్య దైవంగా పూజించే గోమాతలు.మరి ఇబ్బంది ఏమిటి అన్న ప్రశ్న తలెత్తు తోంది.వాస్తవంగా ఆవులు సాధు జంతువులే,ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానం లేదు.కానీ ఇటీవల కాలంలో దూకుడుగా ప్రజలపై దాడులుచేస్తూ పశువులు పట్టణంలో సంచరిస్తున్నాయి.పెద్ద సంఖ్యలో రోడ్లపై పశువులు తిరుగుతూ ఒక విధంగా అలజడులు సృష్టిస్తున్నాయి.ఒక ప్రక్క ఆవులు,గేదెలు,మరోపక్క కుక్కల బెడతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.ఇటీవల కాలంలో ఆవులు దూకుడుగా వ్యవహరిస్తూ ప్రజలపై దూకుడుగా దాడులు చేస్తుండటం విశేషం.రోడ్లపై గుంపులుగా తిరుగుతూ ఇబ్బందులకు గురిచేస్తూనే,ఒక్కసారిగా ప్రజలపై కొమ్ములు విసరటం చేస్తున్నాయి.వీటి దెప్పకు ఎందరో గాయాలకు గురై ఆసుపత్రుల పాలైన సంఘటనలు కో కొల్లలు.వాహనదారులు ప్రయాణించే టప్పుడు ఒక్కసారిగా వాళ్ళపై పడటం,రాత్రి పూట రోడ్డు పై అడ్డంగా పడుకోవటం వంటి పనులు చేస్తున్నాయి.రాత్రిపూట చీకటి సమయంలో ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా వాహన దారులు పని అయిపోయినట్లే.అలా ప్రమాదాలు జరిగి కాళ్ళు,చేతులు విరగొట్టుకున్న వారి సంఖ్య తక్కువేమీ కాదు.ఆవులన్నా కాస్త రాత్రిపూట కనిపిస్తాయి.కానీ గేదెలు సంగతి ఏమిటి.నల్లగా ఉండే గేదెలు చీకట్లో కనిపించవు కదా.అక్కడే ఈ సమస్య తలెత్తు తోంది.మరి వీటి నియంత్రణకు పోలీస్ శాఖ,నగర పాలక సంస్థ అధికారులు ఏమి చేస్తున్నారు అంటే సమాధానమే కనిపించదు.అయ్యవారు ఏమి చేస్తున్నారు అంటే అన్న సామెత లాగ ఉంటోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.అధికారుల మాటలు కోటలను దాటు తింటే,చేతలు మాత్రం ఇటుకలను కూడా దాటటం లేదని ప్రజలు మండి పడుతున్నారు. ఐటీ వల కాలంలో కొద్దో,గొప్పో పోలీస్ శాఖ,నగర పాలక సంస్థ అధికారులు పశువుల సంచారాన్ని నియంత్రించటానికి కొన్ని చర్యలు చేపట్టారు.కానీ అది ఏ మాత్రం సరిపోలేదు.పోలీసు శాఖ,నగరపాలక సంస్థ లు సరైన నిర్ణయాలు తీసుకోవటం లేదని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.నామ మాత్రపు చర్యలతో సరిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కేవలం వీరి నిర్లక్ష్యం కారణం గానే పశువుల సంచారం పట్టణ ప్రజలకు పెద్ద తలనొప్పిగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఏది ఏమైనప్పటికీ పట్టణంలో పశువుల సంచారాన్ని నియంత్రించలేక పోవటం ప్రజలకు శాపంగా మారింది.ఇప్పటి కైన వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 చెస్ పోటీలకు పందలపాక విద్యార్థులు



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 11 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు బుధవారం ఎస్కేవీటి డిగ్రీ కళాశాల రాజమండ్రి నందు జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 చెస్ క్రీడ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పందలపాక పాఠశాలకు చెందిన జి విమల శ్రీ ఫస్ట్,ఎం పి సి పి లీల స్వాతి పదవ తరగతి విద్యార్థిని త్వరలో జరిగే ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు.విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజారెడ్డిని అభినందించారు,ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉన్నత స్థానానికి వెళ్లేలా ప్రోత్సహించడం జరుగుతుందని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కూడా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యువ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని,రాష్ట్రస్థాయి పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగాఉందని తెలిపారు.ఎంపికైన క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు,అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరి రెడ్డి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పంపన వీర సత్యనారాయణ,కళాశాల సీనియర్ ఉపాధ్యాయులు నాగబాబు,ఉపాధ్యాయుని పాధ్యాయులు,గ్రామస్తులు,నాయకులు,విద్యార్థిని విద్యార్థులు అభినందించారు

# వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శిగా చింతా సునీల్ రెడ్డి నియామకం



నిజం చెపుతాం న్యూస్ అనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 11 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం:వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ (ఐటీ విభాగం) రాష్ట్ర కార్యదర్శిగా అనపర్తి నియోజకవర్గం, అనపర్తి మండలం, రామవరం గ్రామానికి చెందిన చింతా సూర్యనారాయణ రెడ్డి (సునీల్ రెడ్డి)ను పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నియామకంపై అనపర్తి మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి స్పందిస్తూ%ౌ% పార్టీ ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సునీల్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనపర్తి నియోజకవర్గంలోని పలువురు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సునీల్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ తనాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర ఐటీవింగ్ విభాగం సెక్రటరీగా నియమించిన పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అనపర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి, స్టేట్ ఐటీ వింగ్ అధ్యక్షులు పోతంశెట్టి సునీల్ కి, ఉపాధ్యక్షులు హరీఫ్ కి మరియు తనకు వెన్నుదలుగా నిలిచిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ,పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు

# ఎయిడ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచు కోనేందుకు 5కె మార్థాన్ రెడ్ రన్




కాకినాడ, సెప్టెంబర్ 11 (నిజం ప్రతినిధి): కాకినాడ స్థానిక రాజ్యా ట్యాంకు వద్ద జరిగిన కార్యక్రమంలో డా. జె.నరసింహ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి మరియు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ %ఽ% టీబి అధికారి డా. ఐ. ప్రభాకర్ గురువారం స్థానిక వివేకానంద పార్కు ముందు గేటు నుండి రామారావు పేట వరకు 5కె మార్థాన్ రెడ్ రన్ వీరు ఇరువురు జెండా ఊపి ప్రారభించారు. ఈ 5కె మార్థాన్ రెడ్ రన్ ప్రారంభించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి మాట్లాడుతూ కాకినాడ జిల్లా యువతలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధి, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు మాదక ద్రవ్య దుర్వినియోగం పై అవగాహన పెంచేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా, జిల్లా హెచ్.ఐ.వి./ఎయిడ్స్ విభాగము (దిశ) మరియు జిల్లా స్పోర్ట్స్ ఆథారిటీ వారి సమన్వయముతో జిల్లా 5కె మార్థాన్ రెడ్ రన్ నిర్వహించామన్నారు హెచ్.ఐ.వి, ఎయిడ్స్, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు మాదక ద్రవ్య దుర్వినియోగంపై జిల్లా స్థాయి మార్టన్ 5 కె రెడ్ రన్, పోటీలను ఈరోజు వివేకానంద పార్కు ముందు గేటు నుండి రామారావు పేట వరకు ఉదయం 06 గంటల నుండి 09 గంటల వరకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మార్తాన్ 5కె రెడ్ రన్ ప్రభుత్వ/ప్రైవేటు డిగ్రీ కళాశాల నుండి 17 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు 90 మంది పాల్గొన్నారన్నారు ఎజిల్లా స్థాయి పోటీలలో పురుషులలో ప్రథమ బహుమతి ఆర్. శ్రీనివాస్, ఐడియల్ ఆర్ట్స్%ఽ%సైన్స్ డిగ్రీ కాలేజీ, కాకినాడ, ద్వితీయ బహుమతి పి.నానిబాబు, ఐడియల్ ఆర్ట్స్%ఽ%సైన్స్ డిగ్రీ కాలేజీ, కాకినాడ, స్త్రీలలో ప్రథమ బహుమతి కుమారి. సిహెచ్.అనిత, పి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కాకినాడ, ద్వితీయ బహుమతి కుమారి. వి. వాసంతి, ఆదిత్య డిగ్రీ కాలేజీ, కాకినాడ, థర్డ్ జెండర్ లో ప్రథమ ాబహుమతి కుమారి. కె.రజియా. బ్రెడ్–తుని, ద్వితీయ బహుమతి కుమారి. ఎ.రజిని, చెంజెస్%–%కాకినాడ గెలుపొందారు. ప్రథమ బహుమతి రూ10,000/–, ద్వితీయ బహుమతి రూ7,000/– గెలుపొందారు. వీరి అందరికీ డా. జె.నరసింహ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి చేతున పై 5కె మార్థాన్ రెడ్ రన్ లో పాల్గొన్నవారి అందరికి సర్టిఫికేట్ లు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమలో డా. విల్సన్, జిల్లా మలేరియా అధికారి, డా. అరుణ, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్, పి. బాలాజీ, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్, ఎ.బుజ్జి బాబు, దిశ విభాగము జిల్లా ఎం%ఽ%ఈ ఎం.వి.రత్నరాజు, ప్రీవెన్షన్ యూనిట్ ప్రాజెక్టు మేనేజర్, జి. రామానాయుడు, ఐ.సి.టి.సి., ఎ.ఆర్.టి., డి.ఎస్.ఆర్.సి., వివిధ స్వచ్ఛంద సంస్థలు, సి.ఎన్.పి. ప్లస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బందికి తాహశీల్దార్ సన్మానం



బయ్యారం:సెప్టెంబర్.11.(నిజం చెపుతాం)మండల తాహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నరేందర్,టీ.వెంకన్న,జూనియర్ అసిస్టెంట్ పని చేస్తున్న రాము, వై.వెంకన్నలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ పరిపాలన అధికారుల విధులు నిర్వహించేందుకు బదిలీ, ప్రమోషన్లపై ఈనెల 9న వెళ్లినట్లు వారు తలిపారు.తుర్క.వెంకన్న మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని కౌసల్య దేవి పల్లి,నరేందర్ గూడూరు మండలం బొద్దుగొండ గ్రామానికి,రాము,గోవిందా పురం,వై.వెంకన్న దామరవంచ వీరంతా గ్రామ పరిపాలన అధికారూలుగా వెళ్లినట్లు వారు తెలిపారు.గురువారం బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బందికి మండల తాహశీల్దార్ నాగరాజు వారికి సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు సందీప్, ఉపేందర్,సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, చిరంజీవి,ముత్తయ్య,శ్రీ వాస్తవ,భూ మాత ఆపరేటర్ జ్యోతి,స్వరూప, సర్వేయర్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ఎక్స్ పో ను విజయవంతం చేయాలి



తొర్రూరు సెప్టెంబర్ 11(నిజం చెప్పుతాం) ఈనెల 19,20,21న హైదరాబాద్ నర్సింగి ఓం కన్వెన్షన్ లో జరిగే ఫోటో ఎక్స్ పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొర్రూరు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెరుగు కరుణాకర్ పిలుపునిచ్చారు.గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో అసోసియేషన్ఆధ్వర్యంలో సభ్యులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన టెక్నాలజీని అందుపుచ్చుకోవడానికి ఈ ఎక్స్ పో ఫోటోగ్రాఫర్లకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కావున ఫోటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల రవికుమార్, కోశాధికారి పస్తం సాయికిరణ్, మాజీ అధ్యక్షులు సాధు సుమన్, ఉపాధ్యక్షులు కల్లూరి శ్యామ్ కుమార్,గాదగాని పవన్ కుమార్, సంయుక్త కార్యదర్శి గండి సిద్దు, గాజుల రాజు, సభ్యులు ఇటికల రమేష్, సత్యనారాయణ, మచ్చ నాగరాజు, కస్తూరి సతీష్, పస్తం శ్రీకాంత్, గుగ్గిళ్ళ ఆనంద్, సాయి, కడెం సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రకృతి రక్షణ -మన కర్తవ్యము

**- బి ఆర్ ఆర్ కళాశాల లో ఘనంగా అటవీ అమర వీరుల దినోత్సవం**



జడ్చర్ల సెప్టెంబర్ 11(నిజం చెపుతాం) డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల వృక్ష శాస్త్ర విభాగం మరియు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 3 సంయుక్త ఆధ్వర్యంలో గురువారం "అటవీ అమర వీరుల దినోత్సవం" ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో ముందుగా అటవీ అమరవీరులకు ఒక్క నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. సుకన్య మాట్లాడుతూ, "అటవీ సిబ్బంది త్యాగాలు గుర్తు చేస్తూ ప్రకృతి రక్షణ కోసం వారు చేసిన సాహసోపేతమైన సేవలను మనం మరవలేం" అన్నారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి డా. డి. నర్మద అడవుల ప్రాముఖ్యతను మరియు జీవజాలం యొక్క సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వ్యవహరించిన డా. బి సదాశివయ్య మాట్లాడుతూ అడవులను, జంతుజాలాన్ని, సహజ సంపదను రక్షించేందుకు ప్రాణత్యాగం చేసిన అటవీ సిబ్బందిని స్మరించుకుంటూ అటవీ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, చెట్ల నరికివేతను అరికట్టడం, వన్యప్రాణులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం లో కూడా అనేకమంది అటవీ సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అడవిని రక్షించారని ఇటీవల జరిగిన కొన్ని ఉదంతాలను ఉదహరించారు. విద్యార్థి దశలో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల వారిలో ప్రకృతి పట్ల పర్యావరణం పట్ల సహృద్భావం ఏర్పడి భవిష్యత్ లో ప్రకృతి పరిరక్షణ లోపాలుపంచుకుంటారన్నారు. అధ్యాపకురాలు లత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అకాడెమీ లో శిక్షణ పొందుతున్న అనేకమంది ఉద్యోగులు వారి శిక్షణ లో భాగంగా మన కళాశాలలో ని తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించడం ప్రశంసనీమన్నారు. అనంతరం ఇటీవల సిపి గెట్ ప్రవేశ పరీక్షలో వృక్షశాస్త్రము విభాగం లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు తమ తమ అనుభవాలను పంచుకున్నారు. కళాశాలకు ఆన్లైన్ కోచింగ్ ఇచ్చిన అధ్యాపక బృందాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాం అనితెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు కె.లత, హెర్బేరియం కీపర్ లక్ష్మా రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తా





**- గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్న ఎమ్మెల్యే..**
**- భూపాలపల్లి, గణపురం మండలాలల్లో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**
**- నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయి..**
**- గొర్లవీడు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం) సెప్టెంబర్ 11: గ్రామీణ ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం చేయడం, వ్యవసాయ ఉత్పత్తులకు రవాణా సౌకర్యం కల్పించడం, విద్యార్థులు, కార్మికులు, రోగులు సులభంగా ప్రయాణించేలా చేయడం లక్ష్యంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలంతో పాటు గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మీ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొత్తం రూ.390 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో కమలాపూర్ నుండి పెద్దాపూర్ వరకు రూ.20 లక్షలు, ఎస్ యం కొత్తపల్లి నుండి దొమ్మటిపల్లి చెరువు వరకు రూ.100 లక్షలు, గొర్లవీడు గ్రామంలో జడ్పీ రోడ్డు నుండి మల్లయ్యపల్లి వరకు రూ.20 లక్షలు, ట్రాన్స్ఫార్మర్ నుండి మొరంచవాగు వరకు రూ.20 లక్షలు.గణపురం మండలం రంగారావుపల్లి నుండి దశరథం తండా వరకు రూ. 20 లక్షలు, వీర్లపల్లి(బంగ్లాపల్లి) నుండి చక్రవర్తిపల్లి వరకు రూ.20 లక్షలు, బంగ్లాపల్లి ఎస్సీ కాలనీ నుండి మామిడి తోట వరకు రూ.20 లక్షలు, సీతారాంపూర్ నుండి కొండాపూర్ వరకు రూ.20 లక్షలు, అప్పయ్యపల్లి తూపురం నుండి కొండంపల్లి వరకు రూ.20 లక్షలు, గణపురం చీరలపల్లి చింతల నుండి లబ్బదండ వాగు వరకు రూ.130 లక్షలతో వ్యవసాయ పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు కూడా ముందుకువచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో అవగాహన కల్పించి ముఖ్య పాత్ర పోషించిన భూపాలపల్లి పోలీసులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

# జర్నలిస్ట్ రాము కుటుంబానికి టి.ఎస్.జే.యూ నేతల పరామర్శ



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 11: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండల జర్నలిస్ట్ సోన్నారి రాము తండ్రి కీ.శే. సోన్నారి సమ్మయ్య ఇటీవల మరణించగా గురువారం దశ దిన ఖర్మకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ( ఎన్ యు జె ఐ ) నేతలు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జే యూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి కడపాక రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సాయుధ రైతంగ పోరాట వారోత్సవాలు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 11(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామంలో తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట వారోత్సవలో భాగంగా బైక్ ర్యాలీ మండల కేంద్రం నుండి గాలిపెల్లి గ్రామం వరకు నినాదాలతో వెళ్లి మాజీ పార్లమెంట్, శాసన సభ్యులు కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్థూపాలకు పూలమాలలు వేసి ఆయన విగ్రహ అవరణలో సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం,మాతృ భాష కోసం,భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి, మట్టి మనుషులు చేసిన తిరుబాటు ధిక్కార స్వరం. బాంచన్ దొర కాల్మొక్త అన్న వెట్టి మనిషి దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో అంటూ బందూకులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమది హైదరాబాద్ సంస్థాన రాజు ముస్లిం అయినప్పటికీ జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులే. నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాంను మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం, మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపులు చేయడం, బతుకమ్మలు ఆడిచడం, మానభంగాలు చేయడం లాంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్ముఖ్లలో హిందువులు ఉన్నారు. ముస్లిములు ఉన్నారు. అదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లిముల జీవితాలలో ఎటువంటి మార్పులేదు. సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన త్రిమూర్తులు రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, అలాగే మండల కేంద్రంలో బద్దం ఎల్లరెడ్డి గారి విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, గుంటి వేణు, కేవీ అనుసూర్య, కదారీ రాములు, మీసం లక్ష్మణ్, మంద అనిల్ ,మండల కార్యదర్శి తిపిరెడ్డి తిరుపతి రెడ్డి జిల్లా నాయకులు సావనపల్లి మల్లేశం,భూమిరెడ్డి, పెండల అధిత్య,బండారి చందు రైతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్,మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదం పట్ల హర్షం.

**-బి. సి.సంఘ నాయకులు, కొత్త. వినయ్ బాబు, మక్కల. వీరన్న**



బయ్యారం:సెప్టెంబర్.11.(నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభల్లో ఆమోదించిన పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపడం పట్ల , తెలంగాణ బి. సి.యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్త. వినయ్ బాబు, బీసీ సంక్షేమసంఘ బయ్యారం పట్టణ అధ్యక్షులు మక్కల వీరన్న హర్షం వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ఉద్దేశించిన పచాయతీరాజ్,పురపాలక చట్టాల సవరణ బిల్లులు రెండింటిని సెప్టెంబర్ 2న రాజ్ భవన్ కు పంపిన విషయం తెలిసిందే.ఆగస్టు 31న అసెంబ్లీలో, సెప్టెంబర్ 1న శాసన మండలిలో ఆ రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఈ క్రమంలోనే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తన వద్దకు వచ్చిన రెండు బిల్లులపై లీగల్ ఒపీనియర్ తీసుకుని రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేత బిల్లు,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం తెలిపారు.

# పంచాయతీ రాజ్,మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదం పట్ల హర్షం.

**-కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి.**



బయ్యారం:సెప్టెంబర్.11.(నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభల్లో ఆమోదించిన పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ఉద్దేశించిన పంచాయతీరాజ్,పురపాలక చట్టాల సవరణ బిల్లులు రెండింటిని సెప్టెంబర్ 2న రాజ్ భవన్ కు పంపిన విషయం తెలిసిందే.ఆగస్టు 31న అసెంబ్లీలో, సెప్టెంబర్ 1న శాసన మండలిలో ఆ రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఈ క్రమంలోనే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తన వద్దకు వచ్చిన రెండు బిల్లులపై లీగల్ ఒపీనియర్ తీసుకుని రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేత బిల్లు,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం తెలిపారు.

# జిపిఓ లుగా వెళుతున్న వారికి ఆత్మీయ వీడుకోలు





జడ్చర్ల సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపల్ కార్యాలయము లో వార్డు అధికారులుగాలి పని చేస్తున్న నర్సింలు, కృష్ణయ్య, రామ్మోహన్ రావు, శివ కుమార్ 4మంది,... గ్రామపాలన అధికారులి లుగా ( ప్రభుత్వము గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను పటిష్ట పర్చుటలో భాగంగా నూతన ముగా గ్రామపాలనా అధికార" వ్యవస్థను ప్రవేశపెట్టి నందునఅట్టి వ్యవస్థలోకి ) వెళుతున్న ఆత్మీయ సహోద్యోగులకు వీడుకోలు పలుకడమైనది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ జి లక్ష్మారెడ్డి , కౌన్సిలర్స్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, కుమ్మరి రాజు,మేనేజర్ , కార్యాలయ సిబ్బంది, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్, కోనేటి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

# భూపాలపల్లిలో భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తా

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 11:భూపాలపల్లి పట్టణంలో త్వరలోనే భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలో సగర(ఉప్పర) కులస్తుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సమావేశాన్నుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూపాలపల్లిలో భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటు చేయడానికి తాను పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. భగీరథ మహర్షి గంగను భూమిపైకి తీసుకువచ్చి ప్రజలకు అందించిన మహనీయుడని ఎమ్మెల్యే అన్నారు. ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా మన సమాజంలో నీటి ప్రాధాన్యతను, మహర్షి కీర్తిని భవిషత్తు యువతరానికి గుర్తు చేసే అవకాశం లభిస్తుందన్నారు. విగ్రహ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించడానికి నేను ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే అన్నారు. ఆయన తపస్సు, కృషి, త్యాగం మనందరికీ స్పూర్తిదాయకమన్నారు. భగీరథుడి స్పూర్తితో సగరులు అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సగర కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సగర కుల పెద్దలు ఎమ్మెల్యేకు అందజేశారు.

# జీవన విధానంలో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని నిపుతాయి

**- ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 11:డబ్ల్యూపిఎస్ అండ్ జి ఎ (వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ) క్రీడలలో భాగంగా భూపాలపల్లి ఏరియా రామగుండం -3 లను కలుపుకొని బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ రీజినల్మీట్ పోటీలను సింగరేణి కృష్ణ కాలనీ మినీ ఫంక్షన్ హాల్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగురాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ డబ్ల్యూపిఎస్ అండ్ బి ఎ క్రీడలు సింగరేణి సంస్థలో ప్రతి ఒక్కరిలో ఒకసెలబ్రేషన్ లాగా నిలుస్తాయన్నారు. క్రీడలు మనందరిలో మానసిక ఉల్లాసం, సానుకూలతను నింపుతాయి. మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ, టీమ్ వర్క్ ను వికసింపజేస్తాయి. నేటి ఆధునికజీవన విధానంలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కోసం క్రీడల పాత్ర మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. మహిళ ఉద్యోగులు క్రీడల్లో రాణించాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సింగరేణి చరిత్రలోతొలిసారిగా మైనింగ్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ విభాగాల్లో గణనీయంగా మహిళా ఆఫీసర్లు నియమితులయ్యారు. వీరు పురుషులతో సమానంగా భూగర్భ గనుల్లో పనులు నిర్వహిస్తున్నారు. సింగరేణిలో మహిళా రెస్క్యూ టీమ్స్ కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ అవకాశాలతో మహిళలు సింగరేణి లో అన్ని రంగాల్లో, ముఖ్యంగా క్రీడలలో, స్ఫూర్తిగా ముందుకు రావాలని సూచించారు. మహిళల పాత్రను మరింత ప్రోత్సహిస్తూ, మహిళా ఉద్యోగులు క్రీడల్లో విజయం సాధించాలని చెప్పారు. త్వరలో జరిగే కోల్ ఇండియా క్రీడాపోటీలలో సింగరేణి ని ముందు వరుసలో నిలబెట్టాలని, ఆత్మ విశ్వాసంతో పతకాలను గెలుచుకు రావాలని కోరారు. సింగరేణి సంస్థలో ప్రతి ఏడాది లాగే ఈ క్రీడలను నిర్వహించడం ఆనందకరం. ఉద్యోగులు చెడు వ్యసనాలకు దూరంగా వుండి, క్రీడలు రోజు వారి కార్యకలాపాలలో భాగం చేసుకోవాలని సూచించారు. మనం ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు, పాల్గొనే ఉద్యోగులకు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావణ్కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, భూపాలపల్లి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య,అర్జీ-3 స్పోర్ట్స్ ఆర్డినేటర్, అంజయ్య, న్యాయ నిర్ణేతగా జిమ్ సమ్మయ్య, సీఎం ఓ ఐ ఏ ప్రతినిధినజీర్, ఏఐటీయూసీ ప్రతినిధి ఆసిఫ్ పాషా, ఐఎన్టియుసి ప్రతినిధి హుస్సేన్, శ్రీనివాసరెడ్డి, పాకశ్రీనివాస్, ఆఫీసుద్దీన్, బానోతు రమేష్, తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను పరామర్శించిన నవీన్ రెడ్డి

ఇల్లంతకుంట సెప్టెంబర్ 11(నిజం చెపుతాం) పెద్దలింగాపూర్ గ్రామానికీ చెందిన దూదేకుల షరీఫా గత నాలుగు రోజులుగా క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి పరామర్శించి తన వంతు సహాయంగా 50 %న్త్ర% బియ్యం %ꠃ 5 న్త్ర% వంటనూనె అందజేశారు ఈ సందర్భంగా నవీన్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞత తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండి రఫీ, అబ్దుల్లా, రంజాన్,తదితరులు పాల్గొన్నారు.



## మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథం నియామకం



ఆలేరు సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన బైరి విశ్వనాథం గౌడ్ ను సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. సంఘం వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపకులు జక్కె వీరస్వామి గౌడ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గౌడ కులస్తుల అభ్యున్నతి కోసం,వారి హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి విజయాన్ని సాధిస్తాం అని,సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి,వ్యవస్థాపకుల ఆదేశాల మేరకు కృషి చేస్తానని అన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా విశ్వనాథమును మిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

# నేపాల్ లో తెలుగు వారి కోసం సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి అమోఘం

**- మంత్రి వాసంశెట్టి సుభాష్**

ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా (రామచంద్రపురం )చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 ..నిజం చెపుతాం న్యూస్.ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగువారికి ఎక్కడ ఏ కష్టమొచ్చినా మేమున్నామంటూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నేపాల్ లో చోటు చేసుకున్న రాజకీయ సంక్షోభం, ఇతర కారణాల వల్ల అక్కడ చిక్కుకుపోయిన తెలుగువారిందరినీ క్షేమంగా తిరిగి తీసు కొచ్చేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్ లు విశేషమైన కృషి చేశారని మంత్రి సుభాష్ అన్నారు. నేపాల్ లో తెలుగు వారి కష్టాలు తెలుసుకున్న మంత్రి లోకేష్ అనంతపురం జిల్లా పర్యటన రద్దు చేసుకుని పూర్తిస్థాయిలో పూర్తి సమయాన్ని వెచ్చించి తెలుగువారు క్షేమంగా తిరిగి వచ్చేందుకు కృషి చేశారన్నారు. వెంటనే బాధితులతో మాట్లాడి రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి చర్యలు వేగవంతం చేశారన్నారు. అలాగే ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి చర్యలు ముమ్మరం చేశారన్నారు. సుమారు 255 మంది తెలుగు ప్రజలను ప్రత్యేక విమానంలో సురక్షితంగా తీసుకొచ్చి మానవతా విలువలు ఉన్న పార్టీగా మరోసారి నిరూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో..



సమన్వయంతో ఈ ప్రక్రియ సులభతరం అయిందని మంత్రి వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజలు పరాయి దేశంలో ఆపదలో ఉన్నారని తెలిసినా జగన్ రెడ్డి కనీసం స్పందించలేదని దుయ్యబట్టారు. కనీసం మానవతా దృక్పథంతో కూడా వ్యవహరించలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. మచ్చలేని నాయకుడిగా సీఎం చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, ఎస్ కె పి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మేడిశెట్టి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, కవల నానాజీ, నారపురెడ్డి బలరాం పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం శారదా జ్యోతికి ఘనసత్కారం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 11 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం: ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం శారదా జ్యోతి ఎస్ ఎ బి ఎస్ కి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లపల్లి నందు పప్పు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఘనంగా సత్కార సభ నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు పీ శ్రీనివాస రెడ్డి అవార్డు గ్రహీత అయినటువంటి ఎం శారదా జ్యోతి సేవా తత్పరతను పర్యావరణ పరిరక్షణ కు ఆమె చేసిన కృషిని కొనియాడారు. మండల పరిషత్ ప్రెసిడెంట్ శ్రీమతి తేతలి సుమా సూర్య చంద్ర అవార్డు గ్రహీత శారదా జ్యోతికి శుభాకాంక్షలు తెలియజేసి మరిన్ని అవార్డులు ఆమె తీసుకోవాలని ఆకాం క్షించారు, వృత్తులన్నింటిలోనూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని తెలియజేసినారు. శారద జ్యోతి వారి సేవా కాలంలో మరిన్ని అవార్డులు పొందాలని తెలియజేశారు. ఈ సన్మాన సభ కు ఇల్లపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు



తణుకు శ్రీధర్,రంగాపురం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కానాటి అప్పలస్వామి, పంచాయితీ సెక్రటరీ వంశీ ,స్టాఫ్ సెక్రటరీ తమలంపూడి ఈశ్వరరెడ్డి ,బిక్కవోలు మండల ఎస్ టి యుఅధ్యక్షుడు నాగసూరి లక్ష్మీనారాయణ,యుటిఎఫ్ అధ్యక్షుడు సిహెచ్ గోవింద్,విద్యా కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారమే రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క ధ్యేయం... తాండ్ర సాంబశివరావు

బాపట్ల ( నిజం చెపుతాం )రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు, వీరనారీమణులు మరియు వీర మాతలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను తీర్చుటకై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క రాష్ట్ర కమిటి నిరంతరం ప్రయత్నిస్తుంది అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల లోని అసోసియేషన్ లు ఎదుర్కొంటున్న పెన్షన్, స్పర్ష్, హెల్త్ కార్డులు, పిల్లల ఎడ్యుకేషన్ అలౌన్స్, నేమ్ చేంజ్, బర్త్/డెత్ సర్టిఫికెట్స్ మొదలగు అన్ని సమస్యలు తీర్చుటకు రాష్ట్ర కమిటి తరుపున మంచి అనుభవశాలి అయినటువంటి టెక్నికల్ ఇంచార్జి అడపా శంకర్ గారు తయారు గా ఉన్నారు అని, ఎవరెవరికి అవసరం ఉందో తెలియ జేస్తే, అన్ని జిల్లాలకు కలిపి త్వరలో రూట్ మ్యాప్ తయారు చేస్తాము అని తెలియ జేశారు. సమస్యల పరిష్కారానికై టెక్నికల్ ఇంచార్జి అడపా శంకర్ లాంటి అనుభవ శాలి మరియు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వ్యక్తులను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో తిప్పే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం ఒక ఎత్తు అయితే, టెక్నికల్ ఇంచార్జి అడపా శంకర్ పర్యటనకు సమస్యలు ఉన్న మాజీ సైనికులే కాకుండా వీలైనంత ఎక్కువ మంది మాజీ సైనికుల కుటుంబ సభ్యులను ఒక చోట సమావేశ పరచ గలిగితే ఎక్కువ మంది మాజీ సైనికుల కు ఉపయోగకరంగా ఉంటుంది అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తెలిపారు. సమస్యలు ఉన్న మాజీ సైనికులు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు మీ మీ అసోసియేషన్ ల ద్వారా మీ సమస్యలను రాష్ట్ర కమిటి కి వీలైనంత త్వరగా తెలియ చేయాలని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర పిలుపునిచ్చారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం చేస్తున్న ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని తెలియ జేశారు.

# ఎయిడ్స్ నియంత్రణపై 5 కె మర్దాన్ రెడ్ రన్...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 11 :- ఎయిడ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచు కోనేందుకు 5కె మార్ధాన్ రెడ్ రన్ ను డా. జె.నరసింహ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి మరియు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ %ꠃ% టీబి అధికారి డా. ఐ. ప్రభాకర్ గురువారం స్థానిక వివేకానంద పార్కు ముందు గేటు నుండి రామారావు పేట వరకు 5కె మార్ధాన్ రెడ్ రన్ వీరు ఇరువురు జెండా ఊపి ప్రారభించారు. ఈ 5కె మార్ధాన్ రెడ్ రన్ ప్రారంభించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి మాట్లాడుతూ కాకినాడ జిల్లా యువతలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధి, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు మాదక ద్రవ్య దుర్వినియోగం పై అవగాహన పెంచేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా, జిల్లా హెచ్.ఐ.వి./ఎయిడ్స్ విభాగము (దిశ) మరియు జిల్లా స్పోర్ట్స్ ఆథారిటీ వారి సమన్వయముతో జిల్లా 5కె మార్ధాన్ రెడ్ రన్ నిర్వహించామన్నారు హెచ్.ఐ.వి, ఎయిడ్స్, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు మాదక ద్రవ్య దుర్వినియోగంపై జిల్లా స్థాయి మార్థన్ 5 కె రెడ్ రన్, పోటీలను ఈరోజు వివేకానంద పార్కు ముందు గేటు నుండి రామారావు పేట వరకు ఉదయం 06 గంటల నుండి 09 గంటల వరకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మార్థాన్ 5కె రెడ్ రన్ ప్రభుత్వ/ప్రైవేటు డిగ్రీ కళాశాల నుండి 17 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు 90 మంది పాల్గొన్నారన్నారు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, పెన్షన్ సదుపాయం కూడా కల్పించిందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి బారి పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని. ఎయిడ్స్ వ్యాధి సోకిందని కుంగి పోకూడదని, వారికి అన్ని రకాల మందులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని, ఎయిడ్స్ బాధితులకు ధైర్యం నింపాలన్నారు. ఈ వ్యాధి పట్ల అవగాహన పెంచడం మానవ హక్కులను గౌరవించడం బాధితులకు మద్దతు తెలపడం వివక్షత చూపకుండా సమానంగా చూడండి అనే సందేశాన్ని పంచడం ఈ రెడ్ రన్ యొక్క ప్రధాన లక్ష్యమన్నారు ఈ రెడ్ రన్లో ప్రతి అడుగ ఒక జీవితాన్ని ప్రభావితం చేయగలదనీ హెచ్.ఐ.వి. నివారణ మనందరి బాధ్యతను ఈవ్యాధి ప్రభావాన్ని వ్యూహాత్మక దశల శ్రేణి ద్వారా తగ్గించడమే లక్ష్యంగా పలు




అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతో%శీ%దన్నారు ప్రజలకు నివారణ, చికిత్స సంరక్షణపై దృష్టి పెట్టడంతో పాటుగా నిఘా, ఆరోగ్య సంరక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడం ద్వారా సమగ్ర విధానాన్ని ప్రోత్సహించా లన్నారు. జిల్లా స్థాయి పోటీలలో పురుషులలో ప్రథమ బహుమతి ఆర్. శ్రీనివాస్, ఐడియల్ ఆర్ట్స్%ꠃ%సైన్స్ డిగ్రీ కాలేజీ, కాకినాడ, ద్వితీయ బహుమతి పి.నానిబాబు, ఐడియల్ ఆర్ట్స్%ꠃ%సైన్స్ డిగ్రీ కాలేజీ, కాకినాడ, స్త్రీలలో ప్రథమ బహుమతి కుమారి. సిహెచ్.అనిత, పి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కాకినాడ, ద్వితీయ బహుమతి కుమారి. వి. వాసంతి, ఆదిత్య డిగ్రీ కాలేజీ, కాకినాడ, థర్డ్ జెండర్ లో ప్రథమ బహుమతి కుమారి. కె.రజియా. బ్రెడ్-తుని, ద్వితీయ బహుమతి కుమారి. ఎ.రజిని, చెంజెస్%-%కాకినాడ గెలుపొందారు. ప్రథమ బహుమతి రూ10,000/-, ద్వితీయ బహుమతి రూ7,000/- గెలుపొందారు. వీరి అందరికీ డా. జె.నరసింహ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి చేతున పై 5కె మార్ధాన్ రెడ్ రన్ లో పాల్గొన్నవారి అందరికి సర్టిఫికేట్ లు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమలో డా. విల్సన్, జిల్లా మలేరియా అధికారి, డా. అరుణ, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్, పి. బాలాజీ, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్, ఎ.బుజ్జి బాబు, దిశ విభాగము జిల్లా ఎం%ꠃ%ఈ ఎం.వి.రత్నరాజు, ప్రివెన్షన్ యూనిట్ ప్రాజెక్టు మేనేజర్, జి. రామానాయుడు, ఐ.సి.టి.సి., ఎ.ఆర్.టి., డి.ఎస్.ఆర్.సి., వివిధ స్వచ్ఛంద సంస్థలు, సి.ఎన్.పి. ప్లస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పాడ లో ఉప్పెనల ముంచేత్తుతున్నలను

**- కనుమరుగైపోతున్న ఉప్పాడను కాపాడండి అంటూ గ్రామస్తులు**

పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపల్లి మండలం సెప్టెంబర్ 11( నిజం న్యూస్)గత రెండు రోజులుగా సంద్రంలోని కెరటాలువ ఉవ్వెత్తున ఎగసిపడటంతో సముద్రంలో నీరు ఊళ్ళోకి వచ్చేయడంతో ఉప్పాడలోని మాయ పట్నం కొత్తపట్నం సుబ్బంపేట ఓల్డ్ సంద్రం నీతో మునిగిపోయాయి గ్రామస్తులు ఆందోళన గురయ్యారు గత రెండు రోజులుగా పిల్లల్ని చేత పట్టుకొని బిక్కుబిక్కుమంటూ భయాందోళనతో ఉన్నారు నాయకులు వచ్చి చూసి వెళ్తున్నారు తగిన పరిష్కారం గాని పురావస్తు కేంద్రాలకు చేర్చడం గానీ కనీసం అవసరాలు కూడా అందించలేకపోతున్నారు అని గ్రామస్తులు వాపోతున్నారు ఈ సంవత్సరంలో సముద్ర సుమారుగా 200 మీటర్ల ముందుకు రావడం 400 పైగా ఇల్లు సముద్రంలో కలిసిపోవడం అనేకమంది ఊరిని విడిచి వలసలు వెళ్లిపోవడం జరుగుతుంది ప్రభుత్వాలు మారిన ఊరు పరిస్థితి బాగుపడటం లేదని ప్రజలు వాపోయారు ఇప్పటికైనా



ప్రభుత్వం చర్య తీసుకొని ఇటువంటి విపత్తులను అరికట్టే శాశ్వత పరిష్కారం తీసుకోవాలని ప్రజలు గ్రామస్తులు ప్రభుత్వం కోరుతున్నారు జరిగిన విపత్తుకు తక్షణమే చర్యలు తీసుకొని వారికి ప్రభుత్వం ఆదుకొని డిమాండ్ చేశారు

# ఏచూరి వర్ధంతి సందర్భంగా రక్తదానం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 11:- సిపిఎం అగ్రనేత కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి (సెప్టెంబర్ 12) సందర్భంగా గురువారం కాకినాడ సుందరయ్య భవన్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు దుంపల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని కె సత్తిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ సీతారాం ఏచూరి మన కాకినాడ వాసి కావడం గర్వకారణమన్నారు. సీతారాం ఏచూరి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన మార్క్సిస్టు నేత అని కొనియాడారు. కాకినాడ నగరంలో తోలుబొమ్మలాట కళాకారుల ఉత్సవం నిర్వహణలో, గాంధీభవన్ లో లైబ్రరీ నిర్మాణంలో ఆయన పాత్ర ఉందన్నారు. కాకినాడ సుందరయ్య భవన్ని కూడా ఆయనే ప్రారంభించారని తెలిపారు. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం



కవిసమ్మేళనం , గురువారం రక్తదాన శిబిరం, శుక్రవారం బాలాజీ చెరువు సెంటర్లో కళాప్రదర్శనలు ఏర్పాటు చేసామన్నారు. ఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలు పోరాటాలతో పాటు సేవా సహాయ కార్యక్రమాల్లో కూడా సిపిఎం కార్యకర్తలు ముందుంటారని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, సిహెచ్ సతీష్, సిహెచ్ రాజ్ కుమార్, సిహెచ్ రమణి, ఆర్. వెంకటలక్ష్మి, జి భూలక్ష్మీ, పి సూర్య, సి. వెంకట్రావు, రామకృష్ణ లతో పాటు పలువురు కార్మికులు రక్తదానం చేశారు. కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కామరాజు బృందం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం రాజశేఖర్ తో పాటు కె వీరబాబు, యు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలించిన పరిశీలించిన బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల (నిజం చెపుతాం )ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బాపట్ల సూర్యలంక బీచ్ లో ఈనెల 26, 27, 28 తేదీలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించుటకు బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫెస్టివల్ను వేడుకగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బీచ్ వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులను త్వరగా చేయాలని ఆదేశించారు. సముద్ర తీరం ఇసుకలో రాళ్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బాపట్ల నుంచి సూర్యలంక బీచ్కు వచ్చే రహదారికి ఇరువైపులా ఉన్న చిల్లకంప చెట్లను తొలగించాలన్నారు. యంత్రాలతో వేగంగా జంగిల్ క్లియరెన్స్



పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది

# తెలుగు ప్రజల కోసం నారా లోకేష్ చూపిస్తున్న తపన, కృషి అభినందనీయం

**- నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలకు అండగా నిలిచిన నారా లోకేష్**
**- కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 11 :-
నేపాల్‌లో జరిగిన దారుణ ఘటనలో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడంలో రాష్ట్ర మంత్రివర్యులు గౌ. శ్రీ నారా లోకేష్ చూపించిన మానవతా దృక్పథం అభినందనీయమని కాకినడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలుగు వారికి అపద అనగానే, ఆపదలో నిలిచి తక్షణమే సహాయక చర్యలు చేపట్టిన లోకేష్ స్పందన ప్రశంసనీయం అని అన్నారు. నిన్న అనంతపురం పర్యటనను రద్దు చేసి, సచివాలయానికి హుటాహుటిన చేరుకుని రియల్‌టైమ్ గవర్నెన్స్ సెంటర్‌ను వార్ రూమ్‌గా మార్చి సహాయక చర్యలను సమన్వయం చేసిన తీరు ఆయన మానవతా హృదయాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు.బాధితులతో స్వయంగా మాట్లాడి ధైర్యం చెప్పడం, లొకేషన్ కోఆర్డినేట్లతో మ్యాప్ సిద్ధం చేయించడం, ఢిల్లీలోని ఏపీ భవనంలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయించడం, చిక్కుకున్న వారికి ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించడం వంటి ప్రతి చర్యలో లోకేష్ ప్రజల పట్ల ఉన్న తపన ప్రతిఫలించిందని తెలిపారు.ఇప్పటికే సుమారు 215 మంది తెలుగు ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషించడం ప్రతి తెలుగు మనిషి గర్వించదగ్గ విషయం అని అన్నారు.ప్రపంచంలో ఎక్కడైనా తెలుగు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నా, వారికి అండగా నిలబడటంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఈ ఘటన మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.అయితే జగన్మోహన్ రెడ్డి , వైసిపి మాత్రం కనీస స్పందన చూపకపోవడం మానవతా రహిత వైఖరికి నిదర్శనం అని విమర్శించారు. చివరి వ్యక్తి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతను స్వయంగా భుజాన వేసుకున్న లోకేష్ నిజమైన నాయకుడిగా నిలిచారని, తెలుగు ప్రజలందరూ ఆయనపై గర్వపడుతున్నారని జ్యోతుల నవీన్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచిత ఇసుక పంపిణీ బజార్ ను ప్రారంభించిన సబ్ కలెక్టర్ ఉమ హారతి





**- ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 11(నిజం చెపుతాంనారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులోనీ వ్యవసాయం మార్కెట్ గోదాం దగ్గర గురువారం రోజు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా అర్హులైన బహు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలను మంజూరు చేయడమే కాకుండా 8 ట్రాక్టర్ల ఇసుకను కూడా అందిస్తున్న సందర్భంగా ఇసుక బజార్ ను ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన బహు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లను ఒక్కొక్క ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి 5 లక్షల రూపాయలతో పాటు 8 ట్రాక్టర్ల ఇసుకను కూడా పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.నేను ఎన్నో రోజులుగా ఇసుక కొరకు అధికారులను ఎన్నో సార్లు ఇసుక గురించి ప్రస్తవించగా వారు కొంచెం లేట్ చేసిన లేట్ అంటే ఇసుక రవాణా సౌకర్యం లేక లేట్ అయ్యింది కానీ ఇసుకను మా నియోజకవర్గనికి అందించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు ఇసుకను మీ గ్రామ పంచాయతీ కార్యదర్శి గారితో కలిసి అధికారులతో మాట్లాడి మీ సొంత సౌకర్యం అంటే ట్రాక్టర్ కానీ ఇతర వాహనాలను తెచ్చుకొని ఇసుకను తీసుకొని వెళ్లాలని ఎమ్మెల్యే అన్నారుకాంగ్రెస్ పార్టీ ఏదైనా మాట ఇచ్చిందంటే ఆ మాటను తప్పకుండా నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల శ్రేయస్సు కోరే పార్టీ అని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇంత మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం ఇందల్వాయి గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ ఇందల్వాయి పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటి ఉమ్మడి నిజాంబాద్ జిల్లా సబ్ జూనియర్ బాలుర బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించిన ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.మోత్కూరి.నవీన్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి వీరు క్రీడాకారులను పరిచయం చేసుకొని క్యాంపు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీనాథం ఫిజికల్ డైరెక్టర్.భూపతి రాజేశ్వర్,ఉపాధ్యాయులు గోపి,శ్యామ్ రావు,గ్రామ యువకులు శేఖర్, సత్యనారాయణ,చంద్ర ప్రకాష్ క్రీడాకారులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నిరంతర విద్యార్తిగా ఉంటేనే పిల్లలకు నాణ్యమైన విద్య

**- జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు**




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 ( నిజం చెపుతాం)ఉపాధ్యాయులు తమ జ్ఞానాన్ని విస్తృత పర్చుకోవడం లో నిరంతర విద్యార్థిగా వ్యవహారించాలని ..అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందివ్వగలగుతారని డి ఈ ఓ గోవిందరాజులు సూచించారు. జిల్లా సి. వి. రామన్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు శ్రీహరికోట అంతరీక్ష కేంద్ర సందర్శన నిమిత్తము బయలుదేరగా నారాయణ పేట లో ఆయన జెండా ఊపి వారి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ మాట్లాడుతూ పిల్లల్లో సాంకేంతిక పరిజ్ఞానం పెంచడంలో, వారిలో గల అనుమానాలను నివృత్తి చేయడములో, సమర్థవంత మైన బోధనలో ఉపాధ్యాయులకు ఈ పర్యటన తొడ్పాడాలని ఆకాంక్షించారు. వేంగవంతగా పరుగులు పెడుతున్న సమాజంలో అప్డేట్ గా ఉంటేనే ఫలితాలు లభిస్తాయని అన్నారు. ఈ టూర్కు మొత్తం 95 మంది ఉపాధ్యాయులు వెళ్తున్నారు ఈ కార్యక్రమంలో ఏ యం ఓ విద్యాసాగర్, సి ఎం ఓ రాజేంద్రకుమార్ యస్ ఓ లు నాగార్జున రెడ్డి శ్రీనివాస్, భానుప్రకాష్, %జఎ% రామన్ సైన్స్ ఫోరమ్ అధ్యక్షులు కనకప్ప...ప్రధానకార్యదర్శి రాములు, శశి కుమార్ ఉపాధ్యాయ సంఘ నేతలు జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సక్సేన తిప్పన్న శ్రీనివాస్ రెడ్డి తిరుపతి నాయక్ శ్రీదేవి నిర్మల నర్మదా మహేశ్వరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధి పనుల కై జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ కలిసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 10 ( నిజం చెపుతాం )మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు సంబంధించి వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ వినతి పత్రంలో డివిజన్ సంబంధించి కృష్ణానగర్ కాలనీ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ నిర్మాణం, రాజీవ్ నగర్ యూత్ బిల్డింగ్ నిర్మాణం, కైలాసగిరి 30 ఫీట్ రోడ్డు నిర్మాణం లక్ష్మీ నగర్ కాలనీ స్మశాన వాటిక మరియు నోమ కళ్యాణమండపం పక్కనే ఉన్న గౌడ ఎస్సీ స్మశానవాటికలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని స్మశాన వాటికల ప్రహరీని పెంచుతూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

# హైకోర్టు కాలనీ హెచ్ఎంటి నగర్ లింకు రోడ్డుకు మహార్దశ కార్పొరేటర్ బన్నాల



**- 17 లక్షల రూపాయలతో నూతన రోడ్డు నిర్మాణ పనులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ హైకోర్టు కాలనీ నుండి హెచ్ఎంటి కాలనీ వరకు ఉన్న మట్టి రోడ్డు బాగా పాడైపోయి పెద్ద పెద్ద గుంటల మయంగా మారిందని అటు వాకర్లకు టూవీలర్ల రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిందని 25 కాలనీలా ప్రజలు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసి మట్టి రోడ్లు ను బాగు చేయాల్సిందిగా కోరడం జరిగింది, వెంటనే స్పందించిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు సుమారు 17 లక్షల రూపాయల సాంక్షన్ చేయడందానికి సంబంధించిన ఇరిగేషన్ %ూజు% సుధీర్ తో కాంట్రాక్టర్ తో రోడ్డు పరిశీలన చేయడం జరిగింది కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఇరిగేషన్ ఏఈ సుధీర్ కు వీలైనంత తొందరలో రోడ్డు మరమ్మత్తులు పనులు చేపట్టి నూతన రోడ్డు ని వీలైనంత త్వరలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఎండి గౌస్, ఎండి షఫీ, శ్యామ్ బంటి, మొదలగు వారు పాల్గొన్నారు

# బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్ ప్రారంభం

**- ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) ఉప్పల్‌లోని గణేష్‌నగర్‌లో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్‌ను కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కాలనీలోని అపురూప హైట్స్ సమీపంలోని ఎడిఫై స్కూల్ ప్రాంగణంలో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్‌ను ఏర్పాటు చేశారు. బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రోపరేటర్స్ చైతన్య మురళి అమూల్య, సల్ల ప్రభాకర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి వివిధ స్కూల్లో కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11( నిజం చెపుతాం) ఈనెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయండి సెప్టెంబర్ 11నమ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు ఉద్దేశించి నాటి పోరాటం అమరుల త్యాగం మరువలేనిది మాట్లాడడం నారాయణపేట జిల్లా రాష్ట్రంలో జరుగుతున్న వారోత్సవాలను అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయగలరు,,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలంటే స్వరాష్ట్రం కావాలని ఆనాడు స్వరాష్ట్రం తెచ్చుకున్నాం, ఆనాటి రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతూ వస్తుండేటివి ఇప్పుడు స్వరాష్ట్రమైంది వచ్చి 13 సంవత్సరాలు అవుతున్న నేటికీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా మొన్న ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం గానీ, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గానీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించట్లేదు, తక్షణమే తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలి అని సిపిఐ డిమాండ్1947 ఆగస్టు 15న భారతదేశనికి స్వతంత్రం సిందించిన తెలంగాణ రాష్ట్రానికి మాత్రం భారతదేశంలో విలీనం కాలేదు, ఆనాటి నైజాం నవాబు నేను హైదరాబాద్ సంస్థానాన్ని ప్రత్యేక దేశంగా ప్రకటించుకుంటానని కరాకండిగా చెప్పడం జరిగింది, ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్ర నాయకులు రవి నారాయణ రెడ్డి, మగ్దూం మోయున్దిన్, బద్దం ఎల్లారెడ్డి,లు 1947 సెప్టెంబర్ 10 న తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారు,తెలంగాణ సాయుధ పోరాట సాగిన పోరాటంలో 4500 మంది రానార్పణ చేశారు, దున్నే వాడికి భూమి కావాలని 10 లక్షల ఎకరాలను పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కిందన్నారు, తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా 3000 గ్రామాలను విలీనం చేయడం, సాయుధ పోరాటం ద్వారా నైజాం నవాబులను మెడలు వంచి తెలంగాణ ను భారతదేశంలో విలీనం చేపించడంలో మహోత్తమమైన జరిగిన పోరాటం సమరంలో నవాబు నైజాములు తలోగ్గి భారతదేశంలో తెలంగాణను విలీనం చేస్తామని నవాబు అంగీకరించడంతో ఆనాడు పటేల్ సైన్యం ఆలోచించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితే కమ్యూనిస్టు రాజ్యం ఏర్పడుతుందని భయపడి పోలీస్ బలగాలతో వచ్చి మేము భారతదేశంలో విలీనం చేస్తున్నాము అని చెప్పి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే విధంగా ఆనాటి పాలకులు చిత్రీకరించారు నేటికీ తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడింది అంటే కమ్యూనిస్టు త్యాగదనుల పోరాట ఫలితమే ఈనాడు తెలంగాణకు స్వతంత్రమైన స్వతంత్రం వచ్చినట్లు అని అన్నారు,ఈనెల 11 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయండి, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. సంతోష్ . మద్దూరు మండల కార్యదర్శి.చాకలి వెంకటేశు సిహెచ్ గణేష్.రాములు. మొగులప్ప .సరోజనమ్మ నారాయణమ్మ. మన్నెమ్మ. నర్సమ్మ.తదితరులు పాల్గొన్నారు,

# యోగాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ విద్యార్థి నేషనల్ కాంపిటీషన్స్ ఎంపిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) బిఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న శ్రీకాంత్ యోగ కాంపిటీషన్లో నేషనల్ యోగ పోటీలకు ఎన్నికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్ తెలిపారు గురువారం జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ యోగ చాంపియన్షిప్ పురుషుల పోటీల్లో పాల్గొన్న శ్రీకాంత్ నేషనల్ యోగ పోటీలకు ఎన్నికైనట్టు ఉస్మానియా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కే దీప్లా తెలియజేశారు తేదీ సెప్టెంబర్ 28 29 30 తేదీలలో చెన్నైలో జరిగే నేషనల్ యోగ పోటీలలో పాల్గొంటారని నేషనల్ ఛాంపియన్షిప్ కచ్చితంగా సాధిస్తాడని గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కళాశాల ఇన్చార్జి డాక్టర్ తిరుపతయ్య తెలిపారు విద్యార్థి శ్రీకాంత్ తెలియజేస్తూ నన్ను నేషనల్ పోటీలలో పాల్గొన్న పాల్గొనడానికి దానికి ప్రోత్సహించిన ప్రిన్సిపల్ , స్టాఫ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# 69 వ ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మరియు సెలక్షన్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి






సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 11(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని తహశీల్ గ్రౌండ్ లో గురువారం రోజు 69 వ ఎస్జిఎఫ్ సంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మరియు సెలక్షన్ పోటీలను ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా పోటీలను మా నారాయణఖేడ్ నియోజకవర్గం లోఎస్జిఎఫ్ నిర్వహించినందుకు ఎస్జిఎఫ్ పోటీల నిర్వహణ సభ్యులకు మరియు జిల్లా డిఇఓ గారికి ముందుగా ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారు సంగారెడ్డి జిల్లా డిఇఓ గారికి నేను ప్రత్యేకంగా వారిని అడిగి నారాయణఖేడ్ లో ఎస్జిఎఫ్ పోటీలు నిర్వహించాలని అడిగాను కానీ వారు జహీరాబాద్ నియోజకవర్గం వారు మరియు పఠాన్ చేరవు నియోజకవర్గం వాళ్ళు అడుగుతున్నారు అని డిఇఓ అనగా నేను లేదు ఎట్టి పరిస్థితుల్లో ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి పోటీలు నారాయణఖేడ్ నియోజకవర్గం లో నిర్వహించాలని పోటీలకు కావలసిన అన్ని సదుపాయలు స్వయంగా నేను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే డిఇఓ గారితో అన్ననని వారు కూడా తప్పకుండా నారాయణఖేడ్ లోనే ఎస్జిఎఫ్ పోటీలను నిర్వహిస్తామని అన్నారు అని ఎమ్మెల్యే అన్నారు. ఎస్జిఎఫ్ పోటీల్లో మొత్తం జిల్లాలో 28 మండలాలు పాల్గొంటున్నాయి ప్రస్థుతానికి 27 మండలాలు మన నారాయణఖేడ్ కి వచ్చాయని మిగిలిన ఒక్క మండలం కూడా త్వరలోనే పోటీలో పాల్గొంటుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఎస్జిఎఫ్ సంగారెడ్డి జిల్లా ఇంచార్జి శ్రీవివాస్, మరియు జిల్లా లోని పలు మండలలకు సంబంధించిన పిఈటి లు, వినోద్ పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,రమేష్ చౌహాన్ కాంగ్రెస్ నాయకులు, అశోక్ రెడ్డి పిఎసిఎస్ ఛైర్మెన్,శంకర్ ముదిరాజ్, షారూఖన్ యూత్ కాంగ్రెస్ నాయకులు, పవన్ యూత్ కాంగ్రెస్ నాయకులు,కిషన్ నాయక్, వెంకట్ నాయక్,జైపాల్ మాజీ ఉప సర్పంచ్, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేసిన యువనేత సాగర్ శెట్కార్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 11(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండలం నిజాంపేట్ గ్రామానికి చెందిన దుబాసి గంగామణి భర్త పండరినాథ్ గారికి అత్యవసర చికిత్స నిమిత్తం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ గారి ఆదేశల మేరకు సీఎం సహాయ నిది నుండి మంజూరైనా 2,00,000(లక్షలు )ఎల్వోసీ చెక్కును యువనేత సాగర్ షేట్కార్ గురువారం బాధితురాలికి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సీఎం సహాయనిది ఫండ్ పేదల పాలిట వరం లాంటిదని తెలిపారు వారితో పాటు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఐ ఎస్ ఆర్ ఎల్ పరిచయం చేస్తున్న మోటారో స్పర్ట్స్.. పాల్గొన్న ప్రముఖులు.





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ . శివసేన రెడ్డిబీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్, తెలంగాణ ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ మరియు పరిశ్రమలు మరియు వాణిజ్యం (ఐ%డ%సి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ (ఐఏఎస్) ఎంపి జితేందర్ రెడ్డి వంటి నాయకులు, ప్రముఖులు హాజరయ్యారు.తెలంగాణకు అంతర్జాతీయ ప్రమాణాలతో గుర్తింపు పొందిన మోటర్స్పర్ట్స్ పరిచయం చేయడంలో ఐఎస్ఆర్ఎల్ పాత్రను ప్రశంసించిన క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, "ప్రపంచ స్థాయి వేదికలు, శిక్షణ అవకాశాలను సృష్టించడం ద్వారా క్రీడలతో యువతకు సాధికారత కల్పించడంను తెలంగాణ ఎల్లప్పుడూ నమ్ముతుంది. జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియం అనేది అత్యాధునిక సౌకర్యం, ఇక్కడ కలలు వాస్తవంగా మారుతాయి. అథ్లెట్లు అన్ని క్రీడలకు ప్రపంచ వేదికపై పోటీ పడటానికి సిద్ధంగా ఉంటారు. క్రీడలో పోటీతత్వం అనేది వ్యక్తిత్వం, స్థిరత్వం వ్యక్తిగత వృద్ధిని ఎలా నిర్మిస్తుందో అనే దానికి ఒక అద్భుతమైన ఉదాహరణ, ఐఎస్ఆర్ఎల్ తీసుకువచ్చిన ఈ మోటర్స్పోర్ట్. ఈ తరహా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన లీగ్లకు తెలంగాణ తలుపులు తెరవడం ద్వారా, మేము అవకాశాలను వైవిధ్యపరుస్తున్నాము, ఉద్యోగాలను సృష్టిస్తున్నాము, పెట్టుబడులకు దీర్ఘకాలిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తున్నాము. ఈ వేదికలు ఆకాంక్షలను రేకెత్తిస్తాయి, శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందిస్తాయి. భారతదేశం, హైదరాబాద్ ను ప్రపంచ క్రీడా పటంలో దృఢంగా నిలుపుతాయి " అని అన్నారు.ఐఎస్ఆర్ఎల్ అనేది రేసింగ్ కంటే ఎక్కువ, ఇది అథ్లెట్లకు మార్గాలను సృష్టించడంతో పాటుగా తదుపరి తరానికి స్ఫూర్తినిస్తుంది భారతదేశంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రపంచ-ప్రామాణిక క్రీడా కార్యక్రమాలను సగర్వంగా నిర్వహించగలవని నిరూపిస్తోంది "అని అన్నారు.టర్ఫ్ మరియు ట్రాక్ యొక్క భద్రత అధిక ప్రాధాన్యతగా ఉంటుంది, ఈవెంట్ ముగిసిన తర్వాత స్టేడియంలో ఒక్క సమస్య కూడా లేకుండా వెంటనే పూర్తి కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు అనుకూలంగా ఉండగలదని నిర్ధారిస్తుంది. ఈ తరహా వేదికలు ప్రభుత్వానికి ఆదాయ చోదకాలుగా మారతాయి, అదే సమయంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం క్రీడా మౌలిక సదుపాయాలలో పెట్టుబడి సంస్కృతిని మరింత బలోపేతం చేస్తోంది. ఐఎస్ఆర్ఎల్ వంటి వేదికలు మోటర్ స్పోర్ట్ టూరిజం యొక్క ఆర్థిక ప్రభావానికి తోడ్పడతాయి, యువత అభివృద్ధి , నైపుణ్యాభివృద్ధికి అర్థవంతమైన మార్గాన్ని సృష్టిస్తాయి.హైదరాబాద్ను ఆతిథ్య నగరాల జాబితాలో చేర్చడంతో, అంతర్జాతీయ మౌలిక సదుపాయాల ప్రమాణాలు, అథ్లెట్ల సంక్షేమం, అభిమానుల అనుభవాన్ని నిర్ధారిస్తూ ఐఎస్ఆర్ఎల్ తన పరిధిని విస్తరిస్తూనే ఉంది.

# అది చిరుత కాదు.. హైనా

### - శ్రీ బాలాజీ టౌన్షిప్ ప్రాంతాలను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సెప్టెంబర్ 11( నిజం చెపుతాం )బీ పట్టణంలోని శ్రీ బాలాజీ టౌన్షిప్, సిరిసంపదలు చుట్టుపక్కల ప్రాంతాల్లో సంచరిస్తున్నది చిరుత పులి కాదని అది హైనా అని షాద్ నగర్ అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న జంతువుల ఖాళీ జాడల ఆధారంగా పది హైనా అని స్పష్టం చేశారు. గురువారం హలో షాద్ నగర్ సోషల్ మీడియా గ్రూపులో వచ్చిన కథనం ఆధారంగా ఫారెస్ట్ అధికారులు షాద్ నగర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రవీందర్, బీట్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఎల్కిచర్ల అధికారి రవీందర్ రెడ్డి, స్థానిక అధికారి మొహమ్మద్ అబ్దుల్ అజీజ్, ఆమన్ గల్ కు చెందిన అధికారి రాఘవేందర్ తదితరులు బాలాజీ టౌన్షిప్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. ఇక్కడ లభించిన జాడల ఆధారంగా సీసీటీవీ ఫుటేజుల ఆధారంగా అడవి పిల్లి తో పాటు, హైనా ఆనవాళ్లు కనిపించాయని పేర్కొన్నారు. అయితే చిరుత పులి కాదని అది మాత్రం హైనా అని తెలిపారు. ప్రస్తుతం కాలనీవాసులకు ఇప్పుడేం ప్రమాదం లేదని దాన్ని జాడలు కనుక్కొని చర్యలు చేపడతామని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలు నాయక్ తదితరులు అధికారులతో మాట్లాడారు..

# విద్యార్థుల ఆవిష్కరణ శక్తి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతోనే





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - విద్యార్థుల ఆవిష్కరణ శక్తి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతోనే సమాజ భవిష్యత్తు నిర్మితమవుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ లోగల ఎస్ఎన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో బడ్జెట్ స్కూల్స్ మ్యానేజ్మెంట్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయులు ఆదర్శప్రాములని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్షేత్రస్థాయిలో ఆరోగ్యం-విద్య సమన్వయ కార్యక్రమాలు చేపడితే విద్యార్థులు ఆరోగ్యంగా, విజ్ఞానవంతులుగా ఎదగడానికి తొడ్పడతయాని అన్నారు. ప్రతివిద్యార్థి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులను చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మెన్ చల్ల నరసింహ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీసీ ఛైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, శేరిలింగంపల్లి మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటయ్య, బీ స్మాట్ స్టేట్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, జనరల్ సెక్రెటరీ భరత్ కుమార్, ట్రెజరర్ మీనందర్ రావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ భీష్మారెడ్డి, స్టేట్ మెంబర్ అస్లాం, సీనియర్ కరస్పాండెంట్స్ వాసుదేవ్ రావు, కిరణ్ కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సెంట్ జెవియర్ రాజు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్ శంకర్, బీ-స్మాట్ ఆర్గనైజర్స్ ప్రెసిడెంట్ నిజాం అలీ ఖాన్, జనరల్ సెక్రెటరీ వెంకట్, ట్రెజరర్ హిమబిందు, అడ్వైసర్ ఆచార్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రావు, జాయింట్ సెక్రటరీ జేసుదాస్, ఆర్గనైసింగ్ సెక్రటరీ అఖిల్, తదితర స్కూల్ కరస్పాండెంట్స్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతి లో "జాతీయ నాటకోత్సవాలు"



సోమాజిగూడ, సెప్టెంబర్ 11(నిజం చెప్తాం): ప్రతిష్టాత్మక "కోహినూర్ థియేటర్ కార్నివల్ తెలంగాణ (జాతీయ నాటకోత్సవాలు)" క్రియేటివ్ థియేటర్ వ్యవస్థాపకులు అజయ్ మంకెనపల్లి , సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల సెప్టెంబర్ 15, 16, 17 తేదీలలో జాతీయ నాటకోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం రవీంద్రభారతి, ఒరైన్ కేఫ్, బంజారాహిల్స్ వేదికలపై ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కొనసాగనుంది. ఈ నాటకోత్సవం భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, డైస్ ఆర్ట్ ఫిలిమ్స్ సహకారంతో జరుగుతుందని ఆయన తెలిపారు. ఉదయం 10 %-% సాయంత్రం 4 వరకు వర్క్షాప్స్, డప్పు, కలరీ, ఒగ్గుడోలు, పేరిణి యాక్టింగ్, మైమ్, బాడీ మూమెంట్, రైటింగ్, కర్రసాము, లైటింగ్ డిజైనింగ్, స్టేజ్ %డ% ఆర్ట్ డిజైనింగ్, స్పెషల్ ఎఫెక్ట్స్ సాయంత్రం 4 %-% రాత్రి 10 వరకు నాటక ప్రదర్శనలు . కేరళ, కర్ణాటక, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, దక్కని ప్రాంతాలు మరియు తెలంగాణ రాష్ట్రం నుండి అత్యుత్తమ నాటకాలు ఉంటాయని తెలిపారు. 7 నాటకాలు, 16 వర్క్ షాప్ లు, 5 తెలంగాణ జానపద గిరిజన నృత్యాల ప్రదర్శన, 4 టాక్ షోస్ ఉంటాయని తెలిపారు. "జాతీయ స్థాయి మరియు రాష్ట్ర స్థాయి నాటకాలను ఒకే వేదికపై ప్రదర్శించడం ద్వారా, తెలంగాణ జానపద కళలు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఈ ఫెస్టివల్ నిజమైన మల్టీ లింగ్వల్ కార్నివల్గా నిలుస్తుంది" అని తెలిపారు. ఈ మహోత్సవంలో సినీ, రాజకీయ ప్రముఖులు, యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూల్స్ కూడా భాగస్వామ్యం కానున్నాయని పేర్కొన్నారు. చివరిగా ఆయన ప్రజలను ఆహ్వానిస్తూ "ప్రతి ఒక్కరూ ఈ జాతీయ నాటకోత్సవంలో పాల్గొని, రంగస్థల కళల వైభవాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నాము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ హొలగుండి, హర్ష, ప్రణయ్ వంగరి, పావని, శరత్, ఖాజా అఫ్రిది, కిరీటి, చిన్న, దేవిక, అన్విక, అనిల్ పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్డు మాకొద్దంటూ రైతుల ధర్నా




మాడ్గుల సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని తాహాసిల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై బ్రాహ్మణపల్లి,అన్నే బోయన పల్లి రైతులు రీజినల్ రింగ్ రోడ్డు మాకొద్దు అంటూ ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు మద్దతుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దల భూములను కాపాడుతూ సన్న,చిన్న కారు రైతుల పొట్ట కొట్టి రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్లను మార్చడం ఎవరి ప్రయోజనాలకో రాష్ట్ర ముఖ్యమంత్రి కే తెలియాలని ఆయన అన్నారు.గత ప్రభుత్వం చేసిన అలైన్మెంట్ నే ప్రామాణికంగా తీసుకొని రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పాత అలైన్మెంట్ కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు రైతులు తాహాసిల్దార్ వినయ్ సాగర్ కు మా భూములు కాపాడాలంటు ఆయనకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్నేబోయన పల్లి రైతులు, బ్రాహ్మణపల్లి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలు పై హర్షం

### - రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్..

మాడ్గుల సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు గవర్నర్ ఆమోదం తెలపడం హర్షణీయమని రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని అన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలందరికీ న్యాయం జరిగేలా కృషి చేశారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షదాయకమని ఆయన అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం కష్టపడి పనిచేసిన బీసీ సామాజిక వర్గానికి,క్యాబినెట్ లో ఆమోదం తెలిపిన రాష్ట్రమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వర్గానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.బీసీల సంక్షేమం కోసం ఆర్థిక,రాజకీయ,విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం ఈ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.



# రైతులకు సరిపడే యూరియా అందించాలి

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి..**




మాడ్గుల సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం):మాడ్గుల మండలానికి సరిపడే యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్ రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా రాణి ని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఆమెను కలిసి మాడ్గుల మండలంలో పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడే రైతులను యూరియా కొరకు ఇబ్బందులకు గురి చేయకుండా రైతుల అవసరం మేరకు సరిపడే యూరియా అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మాధాపూర్‌లోనీ ఎంపిపి స్కూల్‌కు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టేజి నిర్మాణం.




శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – హైదరాబాద్, మాధాపూర్‌లోని ఎంపిపి స్కూల్‌లో విద్యార్థుల కోసం స్టేజి నీ హైదరాబాద్ జుబ్లీహిల్స్ లయన్స్ క్లబ్ సహకారంతో నిర్మించారు. ఈ స్టేజీని గురువారం రోజు లయన్స్ జిల్లా గవర్నర్ 320%ఙ% లయన్ అమర్‌నాథ్ రావు ప్రారంభించారు. ఈ నిర్మాణానికి లయన్ గిరిజా రెడ్డి, డా. పి. సీత, జయశ్రీ మూర్తి, జ్వాల వైష్ణవి, మండవ శిల్ప విరాళాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షురాలు లయన్ కోనేరు రామసుందరి,, కార్యదర్శి లయన్ రిందా దేవి, స్కూల్ హెడ్ మాస్టర్ మోహన్ రావు సమన్వయ పరిచారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసింహరాజు, రామమోహనర్ సౌభాగ్య, మర్రి ప్రవీణ్, ఈ.వి. రమణ ఆర్.ఎస్. తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన ఈ షెడ్, విద్యాభివృద్ధి పట్ల లయన్స్ క్లబ్ చూపుతున్న అంకితభావానికి నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల హితమే లయన్స్ అభిమతం గా ఎన్నో సంవత్సరాలనుండి పిల్లలు ఎండకు, వానకు మధ్యాహ్న భోజనం మట్టి లో చేస్తున్న పిల్లలు పరిస్థితి గమనించి, పరిశీలించి ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న భావం తో దాతృత్వం తో ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ వారికి స్కూల్ హెడ్ మాస్టర్ మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శాంతిఅర్జున్,ప్రధానోపాధ్యాయులు బస్వలింగం,ఉపాధ్యాయులు సుధారాణి, లీలా దేవి, బాల మణి, రాజగోపాల్ రెడ్డి, ప్రసాద్, మాధవి, ప్రేమ్ కుమార్, సారిక, నవ్య టీచర్, పాల్గొన్నారు.

# పెట్టుబడుదారి సమాజాన్ని కూలదోయడమే కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి కి అర్పించే నిజమైన నివాళి

**- పేర్ల నాగయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి**

నాగారం సెప్టెంబర్ 11. నిజం చెపుతాం పెట్టుబడుదారి సమాజాన్ని కూ ల తోయడమే కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి కి మనం అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య అన్నారు. గురువారం కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి వర్ధంతి సందర్భంగా పసునూరు గ్రామములో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, దోపిడీ సమాజాన్ని అంతం చేయటం కోసం విప్లవ ప్రజా పోరాటాలే శరణ్యమని నమ్మి, తన ఉపాధ్యాయ వృత్తిని మధ్యలోనే వదిలేసి, ప్రజల కోసం తన సర్వసం త్యాగం చేసిన గొప్ప విప్లవకారుడని కొనియాడినారు. ఉపాధ్యాయుడు అంటే, కేవలం తరగతి గదిలో పాఠాలు బోధించడమే కాదు, సమాజంలో జరిగే అన్యాయాలను ప్రశ్నించటం నేర్పిన వాడే నిజమైన ఉపాధ్యాయుడు అని ఆయన అనేవారని, ప్రజా ఉద్యమాలలో తలెత్తే ప్రతి ప్రశ్నకు అతని వద్ద సమాధానం ఉండేదని, విప్లవోద్యమంలో ఎదురైన అన్ని రకాల సమస్యలకు సరియైన విప్లవ పందా నిర్మించటమే పరిష్కారమని నమ్మిన వ్యక్తి కామ్రేడ్ సంజీవరెడ్డి అన్నారు. ఆయన లాంటి వ్యక్తులు లేకపోవడం నష్టదాయకమని అభిప్రాయపడినారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్ట్ మతోన్మాద పాలన నేడు భారతదేశాన్ని అనేక రకాల సంక్షోభాలకు గురి చేస్తుందని, హిందూ మతం పేరుతో ఫాసిస్ట్ విధానాలని అవలంబిస్తూ, బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ, కమ్యూనిస్టులను, విప్లవకారులను అంతం చేయడమే, తమ అజెండాగా మోదీ,అమిత్ షా లు తమ పాలనగా కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. అందుకే పెట్టుబడిదారీ సమాజం అంతం కోసం విప్లవ శ్రేణులు ఐక్యమై పెట్టుబడిదారి సమాజాన్ని కూలదోసి శ్రామిక వర్గ రాజ్యాన్ని స్థాపించడం కామ్రేడ్ సంజీవరెడ్డి కి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమములో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ వేల్పుల లక్ష్మన్న, టి యు సి ఐ జిల్లా కమిటీ సభ్యులు మామిడి సుధాకర్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేర్పుల పరుశురాం, పార్టీ నాయకులు ఎరసాని అంజయ్య, కమటం భుచ్చాలు, మామిడి సత్తెమ్మ, మామిడి నాగమ్మ, పొదిల రవి, మల్లెపాక వెంకటమ్మ మల్లెపాక సుగుణమ్మ, చలిమల క్రయ్య, కుంభం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# ఫణిగిరిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**- గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది**
**- 40 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు**
**- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**



నాగారం సెప్టెంబర్ 11.నిజం చెపుతాం... గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. గురువారం ఫణిగిరి గ్రామంలో 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే గ్రామపంచాయితీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. దసలవారీగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుంకరి జనార్దన్, నరేష్, మండల పార్టీ అధ్యక్షులు లింగయ్య, కడియం పరమేశ్, పానుగంటి నరసింహారెడ్డి, ఎర్ర యాదగిరి, నాతి వీరమల్లు గౌడ్, బత్తుల కరుణాకర్, జంపాల రవి, భాను ప్రకాష్, అవిలయ్య, రావుల సత్యయ్య,శేఖర్ రెడ్డి, యాట భాస్కర్, లక్ష్మీకాంత్, నాతి వెంకన్న, మండల వెంకన్న, దారం రమేష్, కల్లెట్ల పల్లి రమేష్, సురేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు

# మహిళా సంఘాలలో ప్రతి ప్రతి ఒక్కరూ నిరాక్ష రాశులుగా ఉండకూడదు

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 11నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామపంచాయతీ భవనమలో జరిగినటువంటి మహిళా సమైక్య అక్షర కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వయోజన విద్య కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మహిళ సభ్యురాలు ఉదయం పూట గాని రాత్రిపూట గాని రోజుకు ఒక గంట టైం కేటాయించి చదువుకోవాలని చదువు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వారన్నారు మహిళా సంఘాలలో ఇప్పటికీ నిరక్షరాస్యులుగా చాలామంది ఉన్నారు వారు కూడా చదువుకొని చదువుతో కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలి ప్రభుత్వం మహిళా సంఘాలను లక్షాధికారులు చేయాలని ఆలోచనతో ఒక్కొక్క సంఘానికి ఒక్కొక్క పరిశ్రమ కేటాయించడం జరుగుతుంది. ఆ పరిశ్రమలు మహిళలు పనిచేసుకుంటూ వాళ్ళ మేధ శక్తిని పెంపొందించు కావాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవాలని వారి కోరినారు ఇటీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వం పంపిన వయోజన విద్య పుస్తకాలను వారికి పంచటం జరిగినది మహిళా సంఘాల వివోలు కొమ్ము కోటమ్మ లక్కమళ్ళ శైలజ కామళ్ల సంధ్య మహిళా సంఘాల అధ్యక్షులు ఇట్టి కార్యక్రమును విజయవంతం చేసినారు

# గాయపరిచిన కేసులో జైలు శిక్ష మరియు జరిమానా



గరిడేపల్లి సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) ఇద్దరు వ్యక్తులను తీవ్ర గాయపరిచిన కేసులో ఒక్కొక్కరికి 5 సం.రాల జైలు శిక్ష 1,000/- జరిమానా గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేశ్ తెలిపారు. ఆయన గురువారం రోజు అందించిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం బాపూజీ తండా కు చెందిన క్రాంతి(కాంతమ్మ)కు సుమారు 20 సం.రాల క్రితం గరిడేపల్లి మండలం లుంబా తాండకు చెందిన గుగులోతు బాలుతో వివాహం కాగా వారికి ఇద్దరు పిల్లలు. 2015 సం.రంలో బాలు అనారోగ్యంతో చనిపోగా కాంతమ్మ లుంబా తాండలోనే ఉంటూ తన పిల్లను పెంచుకొనుచుండగా, అదేసమయంలో అదే తాండకు చెందిన గుగులోతు బాబు తండ్రి కొట్యా పరిచయం అయినాడు. ఇద్దరు చనువుగా ఉంటుండగా, అట్టి విషయం తెలిసి కాంతమ్మ తమ్ముడు బాణోతు శివ (సేవ్యాపలుమార్లు హెచ్చరించిన వినకుండా వారిద్దరిని చంపాలనుకున్నాడు. అదే విషయం తన బావమర్దులు గుగులోతు శంకర్, గుగులోతు బాలు, మేనమామ గుగులోతు చెన్నా కు చెప్పినాడు. తేదీ 10.03.2018 రోజున ఉదయం కాంతమ్మ బాబు బండి ఎక్కి గరిడేపల్లి ఎక్కడం శంకర్, చెన్నా చూసి శివకు అదే విషయం చెప్పినారు. అదే రోజు సాయంత్రం నలుగురు కల్మల్ చెరువు గ్రామంలో మద్యం సేవించి, శివ, శంకర్, బాలు, చెన్నాను వారి వచ్చేది చూసి చెప్పమని ముగ్గురు బండిపై సీత్లా తండా కల్వర్ట్ వద్ద కాపు కాయగా, అదే రోజు రాత్రి 10–30 గంటల సమయంలో గుగులోతు బాబు గరిడేపల్లి హెచ్ పి పెట్రోల్ బంక్ లో డ్యూటీ ముగించుకొని తిరిగి ఇంటికి వెళు _ందగా కల్మల్ చెరువు రోడ్ వద్ద కాంతమ్మను ఎక్కించుకొని వెళు _ందగా, కల్మల్ చెరువు గ్రామంలో చెన్నా వీరి రాకను గమనించి శివకు ఫోన్ చేసి చెప్పినాడు. బాబు, కాంతమ్మ ఇద్దరు సీత్లా తండా బ్రిడ్జ్ వద్దకు రాగానే శివ, శంకర్, బాలు ముగ్గురు రోకలి బండ లతో, క్రికెట్ స్టిక్స్ తో బాబు కాంతమ్మపై దాడిచేసి బాగా కొట్టి గాయపర్చగా బాబు తప్పించుకొని పొలాల్లో దాచుకోగా, కాంతమ్మ అపస్మారక స్థితిలో పడిపోగా వెంటనే నేరస్తులు అక్కడ నుండి పారిపోగా, అది చూసి గుగులోతు నాగేందర్ పిర్యాదీ అగు గుగులోతు లుంబా కు ఫోన్ చేసి చెప్పగా, వెంటనే అట్టి ప్రదేశానికి వెళ్ళి గాయపడిన బాబు, కాంతమ్మను చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకెళ్లి అక్కడ నుండి బాబును చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హాస్పత్రికి తరలించి పిర్యాధు ఇవ్వగా గుగులోతు లుంబా పిర్యాధీ మేరకు అప్పటి ఎస్ ఐ వై.సైదులు కేసు నమోదు చేసి సాక్షులను, బాధితులను విచారించి చార్జ్ షీట్ గౌరవ కోర్ట్ లో సమర్పించినారు. సాక్షుల విచారణ అనంతరం పై నలుగురిపై నేరారోపణ రుజువైనందున గురువారం రోజు గౌరవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ యం.రాధా కృష్ణ చౌహాన్ ఒక్కొక్కరిపై 5 సం. రాల జైలు శిక్ష తో పాటు 1000/- జరిమానా విధించారు. జరిమానా చెల్లించని సమక్షంలో తల నెల రోజుల సాధారణ శిక్ష అనుభవించాలని సూచించినారు. ఇట్టి కేసును జిల్లా ఎస్ పి ఉత్తర్వుల మేరకు, గౌరవ కోదాడ డి ఎస్ పి, హుజూర్ నగర్ సి ఐ సూచనల మేరకు ఎస్ ఐ నరేశ్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలువేరు వెంకటేశ్వర్లు సహకారంతో కోర్ట్ కానిస్టేబుల్స్ అగు బొడ్డుపల్లి సైదులు, రాములు ఉన్నతాధికారుల సూచనలు వివరించి ముద్దాయిలకు శిక్ష పడే విధంగా విధులు నిర్వహించినారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి**



హుజూర్ నగర్ సెప్టెంబర్ 11 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ తాసిల్దార్ కార్యాలయల ముందు సిపిఎం ధర్నా....అనంతరం తాసిల్దార్ నాగార్జున రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది హుజూర్నగర్: ప్రజా సమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుర్గి ,బ్రహ్మం మండల కార్యదర్శి పోసన బోయిన, హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హుజూర్నగర్ మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ సిపిఎం హుజూర్నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 10 వరకు ప్రజా సమస్యలపై నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని హుజూర్నగర్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాచేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా మండల వ్యాప్తంగా గ్రామాలలో డ్రైనేజ్ లేక వర్షపు నీరు రోడ్లపై పారుతుందని ఇళ్లల్లో కూడా వస్తున్నాయని అన్నారు నీళ్లు ఇళ్లలోకి వచ్చినప్పుడు ఉండలేకపోతున్నారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ఇందిరమ్మ ఇండ్లు అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. స్థలం లేని పేదవారికి ప్రభుత్వం స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12000 ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, చేతి వృత్తిదారులు గత ఐదు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని నేటికీ వారికి పింఛన్ ఇవ్వడం లేదన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం వెంటనే అందించాలన్నారు. లింగగిరి చెరువుకు పిడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని అన్నారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని హుజూర్నగర్ తాసిల్దార్ గారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చందాల, భిక్షం సిద్దెల ,వెంకటయ్య షేక్, ఖాసిం షేక్ ,సైదా కొప్పుల, నాగమ్మ మాడూరి ,నరసింహా చారి ఆవుల ,సైదులు నెల్లి, వెంకటేశ్వర్లు చింతకుంట్ల, సైదయ్య నాయకులు మేగడ, రాములు తంగేళ్ల, గోపరాజు బుద్ది ,బాల సైదులు తేని, సీతారాములు అన్నపు నేను మాధవరావు సికూర్, తిరపయ్య శ్రీరాములు, శ్రీను బుజ్జి బాబు భాస్కర్ నరేష్ సిద్దెల, అంజి హరీష్ మల్లమ్మ, వెంకటమ్మ, రాములమ్మ, సైదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీవార్డ్ఆఫీసర్లుకు ఆత్మీయ వీడ్కోలు



హుజూర్ నగర్ సెప్టెంబర్ 11 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగరస్థానిక టౌన్ హాల్ నందు పురపాలక సంఘ పరిధిలో వార్డు అధికారులుగా విధులు నిర్వహించి గ్రామ పాలన అధికారులుగా నియామకం పొంది హుజూర్ నగర్ పురపాలక సంఘ కార్యాలయం నుండి బదిలీపై వెళ్తున్న 19 మంది వార్డు ఆఫీసర్లకు ఆత్మీయ వీడ్కోలు మరియు పురపాలక సంఘంలో సేవలు అందించి పదవి విరమణ పొందిన పిల్లలమర్రి వెంకట నరసమ్మ, ఎసశేఖర్ రెడ్డి జవాన్, మరియు ఇందిరాల సీతారాములు కి పదవి విరమణ కార్యక్రమము నిర్వహించుట జరిగినది ఈ కార్యక్రమములో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ అన్ని విభాగముల విభాగాధిపతులు, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా ఆర్ పి లు అందరు పాల్గొన్నారు

# వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ నరేష్






హుజూర్ నగర్ సెప్టెంబర్ 11 నిజం చెపుతాం న్యూస్ ఆపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి అత్యవసర సి పి ఆర్‌చేసిన కానిస్టేబుల్ నరేష్ హుజూర్నగర్ పట్టణంలో గోవిందాపురం గ్రామానికి చెందిన స్వామి అనే 65 సంవత్సరాల వ్యక్తి హుజూర్నగర్ పట్టణంలో అపస్మారక స్థితిలో పడిపోగా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నరేష్ గమనించి అప్రమత్తమై 65 సంవత్సరాల వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ నరేష్ ని అక్కడ ఉన్న పట్టణవాసులు అభినందించారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి పోలీసు సిబ్బంది సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండేలా గతంలోని శిక్షణ ఇవ్వడం జరిగినది అని పోలీసు అధికారులు వెల్లడించారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

**- ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)2029లో రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ డాక్టర్ తేజవాత్ బెల్లయ్యనాయక్ దిశా నిర్దేశం చేశారని ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ గురువారం చెప్పారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల కోసం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను రాబోయే స్థానిక ఎన్నికల్లో భాగంగా ప్రజల వద్దకు తీసుకువెళ్లి విస్తృత ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్ని వైపులా విఫలమైందని విమర్శించారు 24 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినా మోడీ కోటీ ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయారని అన్నారు. దేశానికి ప్రజలకు మంచి జరిగి రక్షణ ఉండాలంటే అది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే ముడిపడి ఉందని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత బలంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్తాయని ఆయన తెలిపారు. పార్టి ప్రభుత్వం పనితీరును సమన్యాయం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క టీపీసీసీ. అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ డాక్టర్.తేజావత్ బెల్లయ్య నాయక్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

# బోథ్ ను రెవెన్యూ డివిజన్ చేయాలి

**- ఎమ్మెల్యేఅనిల్ జాదవ్**



నేరడిగొండ సెప్టెంబర్ 11(నిజం చెపుతాం )నియోజకవర్గంలో ఉన్న జలపాతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలిబోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్లో నిర్వహించిన సంక్షేమ పథకాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రికి స్వాగతం పలికి నియోజకవర్గంలో గల కొన్ని సమస్యలు తెలుపుతూ పొచ్చర ఎక్స్ రోడ్డు నుంచి బోథ్ మండల కేంద్రం వరకు సెంట్రల్ లైటింగ్ తో డబుల్ లైన్ రోడ్డు మంజూరు చేయాలని అదేవిధంగా బోథ్ ను రెవెన్యూ డివిజన్ చేయాలని మరియు బరంపూర్ నుంచి మోర ండి వచ్చే రోడ్డు ఘాట్ కటింగ్ త్వరగా చేయించాలని అదేవిధంగా నియోజకవర్గంలో గల ప్రముఖ జలపాతాలు కుంటాల, పొచ్చర, గాయత్రి, కనకాయి ల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా బజార్ హత్నూర్ %ు%మండలంలోని దేగమ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## నేరడిగొండ మండలం కుమారి పి ఏ సీ స్ చైర్మన్ కాంగ్రెస్ లో చేరిక



నేరడిగొండ సెప్టెంబర్ 11(నిజం చెపుతాం)నేరదిగొండ మండలం లోని కుమారి పి ఏ సీ స్ చైర్మన్ మందుల రమేష్ కాంగ్రెస్ పార్టీ బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావ్ చేతులమీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు మంత్రి వెంట డి సీ సీ బి చైర్మన్ అడ్డిభోజరెడ్డి కిషన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచ శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు

## మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ ను పరామర్శించిన మండల నాయకులు



లోకేశ్వరం సెప్టెంబర్ 11 ( నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని పూస్పూర్ గ్రామానికి చెందిన మాజీ పీఎసిఎస్ డైరెక్టర్ సుంకరి పెద్ద లక్ష్మణ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడన్న విషయం తెలుసుకుని గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ,బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్ బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పరామర్శించి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపారు. వారి వెంట బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, బి ఆర్ ఎస్ నాయకులు అనిల్,సందీప్, లక్ష్మణ్,సుధాకర్ ఉన్నారు.

# మథుర లబాన సమాజ రత్నభూషణ్ సూరజ్ సార్



నేరడిగొండ సెప్టెంబర్ 11(నిజం చెపుతాం)రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునిగా ఇటీవల ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సూరజ్ సార్ తమ మథుర లబాన సమాజ రత్నభూషణ్ అని సంత్ శ్రీ సూరజ్ మహారాజ్ అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి మండలం ఏమాయికుంట గ్రామంలో నిర్వహించిన ఋషి పంచమి వేడుకలో ఆయనను శాలువతో సన్మానించారు. ఒక నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి ఎన్నో అవరోధాలు అధిగమించి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేత సురాజ్ సార్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. తమ సమాజ యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన ఇలాగే మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల బి ర్ స్ నాయకులు సబ్లె సంతోష్ మాట్లాడుతూ ఇలాంటి రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునిగా ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు రావడం మథుర లభానా సమాజానికి గర్వాంగా ఉందని ఇంకా ఇలాంటి అవార్డులు రావాలని కొనియాడారు ఇందులో మథుర లబాన సమాజ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా బిసి నాయకులకు చోటు కల్పించక పోవటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం

**- పార్టీ పుట్టిన నాటి నుండి పనిచేస్తున్న వారికి పదవులు ఇవ్వక పోవడం చాలా దారుణం**

**- నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి.చంద్రశేఖర్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 11(నిజం చెపుతాం) కాంగ్రెస్ లో ఉన్న బిసి నాయకుల పరిస్థితి కూడా అలానే ఉంది కార్పొరేషన్ పదవులు ఎందుకు ఇవ్వడం లేదురాజకీయ పార్టీల జెండాలు మొయలి కానీ బిసి బిడ్డలకు పదవులు ఇవ్వారా బిసి నాయకులను విస్మరించడం అంటేనే బిసిల ఆత్మగౌరవం దెబ్బ తీసినట్టుగా ఉంది నిర్మల్ రాజకీయ పార్టీల జెండాలు మొయలి కానీ పదవులకు బిసి నాయకులు పనికిరాక అని రాజకీయ పార్టీల వ్యవహారం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు గురువారం ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బిసి నాయకులను కూరల్లో కరివేపాకుల వాడుకొంటున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు



## రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించిన రామ్ సేన యూత్



లోకేశ్వరం,సెప్టెంబర్ 11( నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని బిలోలి గ్రామంలోని రామ్ సేన యూత్ సభ్యులు తమ సొంత నిధులతో బిలోలీ నుండి అవర్గా వరకు మరియు బిలోలీ నుండి సాద్గం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా తొలగించారు. వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం కోసం గ్రామంలోని యువకులు తమ వంతు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తూ ఉంటే ప్రతి గ్రామం అభివృద్ధిలో ముందుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ ప్రజలు ఉన్నారు.ం

# కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరిక



సిరికొండ సెప్టెంబర్ 11,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండలంలోని నెరడిగొండ జి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భూమేష్ గారితో పాటు గ్రామస్తులు దాదాపు 50 మంది ఈరోజు అధికార కాంగ్రెస్ పార్టీని తలదన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ యువ నాయకులు భూమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నంత కాలం ఎక్కడ మోసపోతానో అన్న భయమే ఉండేదని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటనలు చూసి వారే ఈ బోథ్ నియోజకవర్గానికి అభివృద్ధి చేయగలరని భావించి బీఆర్ఎస్ పార్టీలో చేరమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రానున్నది మన ప్రభుత్వమేనని అన్ని గ్రామాలు అభివృద్ధి చేసే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న, మాజీ ఎంపీటీసీ ఎక్బాల్, మాజీ ఉప సర్పంచ్ చందు గార్లతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి పౌరుడు గ్రీన్ భద్రాద్రి సేవలు ఆదర్శంగా తీసుకోవాలి

**- విక్రాంత్ కుమార్ ఐపీఎస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్**



భద్రాచలం సెప్టెంబర్ 11(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక సరస్వతి శిశుమందిర్ నందు, గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు వారికి ముఖ్యమైన రోజులలో అంటే పుట్టినరోజు, పెళ్లి రోజు తదితర కార్యక్రమాలకు ఒక మొక్క నాటటం, బహుమతిగా ఇవ్వటం అలవాటుగా చేసుకోవాలని, గ్రీన్ భద్రాద్రి సంస్థ నిరంతరాయంగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించటం ప్రశంసనీయమని, ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేసారు. ఈ సందర్భంగా విచ్చేసిన భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్, మాట్లాడుతూ, గ్రీన్ భద్రాద్రి వారు నిస్వార్థంగా చేస్తున్న కార్యక్రమాలకు మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, వారితో మమేకమై భవిష్యత్తులో మరిన్ని మొక్కలు నాటే కార్యక్రమాలలో భాగస్వాములము అవుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత మాట్లాడుతూ భద్రాచలాన్ని ఉద్యానవనంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలియజేసారు.

కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు యేగిసూర్యనారాయణ, గ్రీన్ భద్రాద్రి గౌరవ సలహాదారు పాకాల దుర్గాప్రసాద్, పాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జునరావు, జీయర్ మఠం అధ్యక్షులు గట్టు వెంకటాచారి, ఇ. రంగారెడ్డి, రామరాజు, డా జి. శివరామకృష్ణ ప్రసాద్, రమేష్, సౌమ్య, శిశుమందిర్ పర్యవేక్షకురాలు గీత, ప్రియాంక, భాస్కర్, సురేష్, సరస్వతి శిశుమందిర్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం సెప్టెంబర్ 11(నిజం చెపుతాం న్యూస్)కొత్తగూడెం జిల్లా:స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య భద్రాచలం హరిత హోటల్ నందు నిర్వహించిన దళిత అవగాహన సదస్సుకు విచ్చేసిన ం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరి ప్రీతం భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,మరియు భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్,వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానం తెలపడం జరిగింది. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుచింతిరేల రవికుమార్,ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దళిత అవగాహన సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల ఎస్సీ సెల్అధ్యక్షులు,కాంగ్రెస్,పార్టీనాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు

**- జిల్లా మైనింగ్ అధికారులు మెరుపు దాడులు**



బోనకల్ సెప్టెంబర్ 11 నిజం చెపుతాం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నరన్న ఫిర్యాదు మేరకు జిల్లా మైనింగ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు, వివరాలు పరిశీలిస్తే గత కొన్ని నెలలుగా మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 129 లో దాని ప్రక్కన గల భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం మైనింగ్ శాఖ రాయల్టీ ఇనస్పెక్టర్ పంపాటి నాగరాజు,టెక్నికల్ అసిస్టెంట్ గూగులోత్ సంతోష్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలితో కలిసి మెరుపు దాడులు చేశారు,సంఘటన స్థలంలో ఉన్న 220క్రేన్,ఒక జేసిబిలతో కోటయ్య,ముదిగొండకి చెందిన రాము లు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు పాల్పడుతున్నట్లు గుర్తించారు,అధికారులు కేసు నమోదు చేసి లీగల్ గా నోటీసులు అందజేస్తామని తెలిపారు,ఈ సంధర్భంగా రాయల్టీ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేపడుతు కోట్ల రూపాయలు కొల్ల గొడుతూ ప్రభుత్వా ఆదాయానికి గండి కొడుతున్నట్లు గుర్తించారు,విరు అధికారులు విధులకు రాని సమయములో మట్టి తోలకాలు జరుపుతున్నారని,అధికారులు వస్తున్నారని తెలుసుకుని తొలకాలు నిలుపుదల చేసి అక్కడనుండి వాహనాలతో సహా పరారీ అవుతున్నారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దమ్ముంటే కాళేశ్వరం దోపిడి పై సిబిఐ విచారణకు సిద్ధంగా ఉండాలి




**- ప్రజలు త్వరలోనే బీఆర్ఎస్‌కు గుణపాఠం చెబుతారు %-**
**%- బీఆర్ఎస్ పార్టీ అబద్ధాలు ప్రజలకు బహిర్గతం అవుతున్నాయి**
**- హైకోర్టు స్టే కోసం పరుగులు తీసింది మీరే**
**- మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కేవలం పబ్లిక్ సిటీ కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలలో పబ్లిసిటీ కోసం ప్రజా బలం ఉన్న వ్యక్తులను టార్గెట్ చేస్తూ మెప్పుకోసం ప్రాకులాడడం హేయమైన చర్య. దమ్ము ధైర్యం ఉంటే అని సవాళ్లు విసరడం ఆకాశం మీద ఉమ్మి వేయడంతో సమానం. నిజంగా మీకు మీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరంపై సి.బి.ఐ విచారణకు సిద్ధంగా ఉండి నిరూపించుకోవాలి. విచారణ అనగానే హైకోర్టుకు వెళ్లి పియూష్ ఘోష్ కమిషన్ కమిషన్ రిపోర్ట్ శాసనసభకు రాకుండా స్టే ఆర్డర్ ఇవ్వాలి అని హైకోర్టును కోరింది మీరే మీ నాయకులు కాదా. మేడిగడ్డలో నీరు నిలువ చేయొద్దని ఎన్ డి ఎస్ ఏ తెలిపింది. అయినా మూర త్వంగా 80 వేల పుస్తకాలు చదివిన అపర మేధావి అని చెప్పుకునే మీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు సొంత నిర్ణయంతో లక్షల కోట్లు దోపిడీ చేసి నాసిరకం నిర్మాణం చేసింది నిజం కాదా బీటలు పారింది నిజం కాదా. గుర్తుపెట్టుకో కాంతారావు నువ్వు పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్న విధంగా ఉంది. తెలంగాణ ఉద్యమంలో ని పదవికి రాజీనామా చేయకుండా గోవాలో చిందులు వేసిన నువ్వు తెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడటం ఆశాస్పదంగా ఉంది. నువ్వు నీ నాయకులు ని పార్టీ అరాచకాలకు జనాలు భయపడి కాంగ్రెస్ పాలన కావాలి అని ప్రజలు భయం గుప్పెట్లో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ప్రజా పాలన తీసుకొచ్చుకొని 6 పథకాలు అమలు జరుగుతున్న క్రమంలో ప్రజాదరణ చూసి ఓర్చుకోలేక, తట్టుకోలేక భయపడి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీని బొంద పెడతారు అని గ్రహించి ప్రజా ఆదరణ గల నాయకుల పై ఆరోపణలు చేస్తే నీకు ఏదో క్రేజ్ వస్తుందని అపోహతో సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీపై బురద చల్లుదామని చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగానే ఉన్నారు అని తెలియజేస్తున్నాము. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివ సైదులు, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు ఎండి రహీం, మండల నాయకులు, టీవి సుబ్బారెడ్డి, పాతూరి వెంకన్న, గాండ్ల సురేష్, చింతల కృష్ణ, మహబూబ్, కటుకూరి శ్రీను. యువజన నాయకులు పల్లం నాగేశ్వరరావు, ఏనిక దినేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంను ఘనంగా సన్మానం



**- మాదిగ జేఏసి రాష్ట్ర నాయకులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ పాల్వంచ: సెప్టెంబర్11 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మాదిగ జే.ఏ.సి. జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ ఇంటికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంను గద్దల రమేష్ ఆధ్వర్యంలో మాదిగ జే.ఏ. సి.రాష్ట్ర నాయకులు మోదుగు జోగారావు, సిద్దెల తిరుమలరావు,దేపంగి వెంకటరమణ తదితరులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ఏజన్సీ ప్రాంతంలో జీ.ఓ. 03 కొట్టివేసిన సందర్భంలో, జరగబోయే లోకల్ ఎన్నికలలో యస్.సి.వర్గీకరణ అమలు చేసి,మాదిగలకు 9% రిజర్వేషన్ అమలు విధంగా విధంగా కృషి చేయాలని యస్.సి. కార్పొరేషన్ నగరి ప్రీతంను కోరినారు.

## ఆకుకూర కోసం.. మహిళలఆరాటం..





చర్లసెప్టెంబర్11( నిజంచెపుతాం) పకృతి వరంగా దొరికే ఆకుకూరలు ఎన్నో రకాలు ఉన్నాయి . ఆకుకూరలను ఇష్ట పడని వారు ఉండరు ఆకుకూరలల్లో మన శరీరానికి కావలసిన ఎన్నో పోషక పదార్థాలు ఉన్నాయి. ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెప్తున్నారు ముఖ్యంగా తోటకూర గోంగూర పాలకూర. బచ్చలి.చుక్కకూర. పుధీన. మెంతుకూర. పాయల. పిండికూర. రకాలు ఉన్నాయి మాంసాహారము కూరగాయల కంటే ఆకుకూరల్లో విటమిన్ ఐరన్ క్యాల్షియం పదార్థాలు మన శరీరానికి అందిస్తాయి. మెట్ట పొలాల్లో దొరికే చెంచల కూర కోసం మహిళలు క్యూ కడుతున్నారు....

# మతోన్మాద కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే

**- సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి..!**



భద్రాచలం సెప్టెంబర్ 10 ( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దేశంలో రోజురోజుకి పెరిగిపోతున్న మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వేగంగా విస్తరిస్తున్న కార్పొరేట్ రంగానికి వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించడమే కామ్రేడ్ సీతారాం ఏచూరి కి మనమిచ్చే నిజమైన నివాళి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గురువారం స్థానిక చందర్రావు భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వర్గ పోరాటాలను కొనసాగించడం ద్వారా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమిని ఏర్పాటు చేయటంలో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారని తద్వారా ఒంటెద్దు పోకడలకు పోతున్న బిజెపిని గత పార్లమెంటు ఎన్నికల్లో కొంత మేరకు నివారించగలిగామని మచ్చ గుర్తు చేశారు. గత రెండు నెలల నుంచి పార్టీ తీసుకున్న మాసలైన్ కార్యక్రమంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళగలిగామని మాస్ లైన్ లో వచ్చిన సమస్యలపై వార్డు కమిటీల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి విజయాలు సాధించడం అభినందనీయమని మచ్చ అన్నారు.ప్రపంచం గర్వించదగ్గ మేధావి కామ్రేడ్ చూరిరాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్,ప్రపంచం గర్వించదగ్గ మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అటువంటి మహానాయకుడిని కోల్పోవడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. సీతారాం ఏచూరి తనకున్న అపారమైన అనుభవంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక కమ్యూనిస్టు దేశాలలో పర్యటించారని కొన్ని సందర్భాలలో కమ్యూనిస్టు దేశాలకు కావలసిన సలహాలు సూచనలు సైతం ఏచూరి అందించారని గుర్తు చేశారు. సీతారామ్ ఏచురి స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మించాలని స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరాయంగా పోరాటాలను కొనసాగించాలని కోరారు. వీర తెలంగాణ పోరాట చరిత్రను మతోన్మాదులు వక్రీకరిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు నేటి నుండి సెప్టెంబర్ 17 వ తారీకు వరకు పార్టీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను వాడవాడల నిర్వహించాలని ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ బండారు శరత్ బాబు పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకరికంటి నాగరాజు, జీవనజ్యోతి, ధనకొండ రాఘవయ్య, కుంజా శ్రీను, అజయ్ కుమార్, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు నిట్టా రాంబాబు జ్ఞాపకార్థం విద్యా సామగ్రి పంపిణీ సహపంక్తి భోజనలు

**- ఆయన భార్య నిట్టా సుజాత, కుమార్తెలు ప్రణయ, ప్రియ,**
**- కుటుంబ సభ్యులు వీరభద్రం, కార్తీక్, సురేష్**













భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రతినిధి మణుగూరు: సెప్టెంబర్ 11: (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజలకు ప్రియమైన గురువుగా, విద్యా రంగంలో అపూర్వమైన సేవలు అందించిన కీర్తిశేషులు నిట్టా రాంబాబు టీచర్ పుట్టిన రోజు (10-09-2025) సందర్భంగా మణుగూరు మండలంలోని బాల వెలుగు పాఠశాలలో జ్ఞాపకార్థ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన భార్య నిట్టా సుజాత, కుమార్తెలు ప్రణయ, ప్రియ, కుటుంబ సభ్యులు వీరభద్రం, కార్తీక్, సురేష్ తదితరులు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా పిల్లలందరికీ సహపంక్తి భోజనాన్ని ఏర్పాటు చేసి వారిలో ఆనందాన్ని నింపారు. సహపంక్తి భోజనంలో అన్నం,పప్పు, కూరగాయల వంటకాలు, చట్నీలు, పెరుగు, మిఠాయిలు, పప్పడాలు వడ్డించగా చిన్నారులు సంతోషంగా ఆస్వాదించారు. పిల్లల నవ్వులు, ఆనంద కిలకిలలు పాఠశాల ఆవరణమంతా మార్మోగాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ %-% "నిట్టా రాంబాబు జీవితాంతం విద్యార్థుల అభ్యున్నతి %-% సమాజ సేవ అనే రెండు లక్ష్యాలకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం విద్యా సామగ్రి పంపిణీ, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని తెలిపారు.బాల వెలుగు పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ %-%రాంబాబు ఆదర్శాలు ఈ తరం పిల్లలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన చూపించిన దారిలో నడవడం ద్వారా మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుంది" అని భావోద్వేగంతో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిట్టా రాంబాబు స్ఫూర్తిదాయకమైన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఓపెన్ బ్యాలెట్‌కు విశేష స్పందన..






**- యూనియన్ లకు అతీతంగా ఓటింగ్ లో పాల్గొన్న కార్మికులు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు: సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం కల నెరవేర్చాలని , సింగరేణి వ్యాప్తంగా 25 డిమాండ్లతో కూడిన బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమం మణుగూరు డివిజన్ లో విశేష స్పందన లభించింది గురువారం ఉదయం 6 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైంది ఓ సీటు ఓసి 4 కెపియుజి, జియం కార్యాలయం ఏరియా వర్క్ షాప్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సాయంత్రం 6 వరకు నిరంతరాయంగా కొనసాగింది 35% లాభాల వాటా, సొంత ఇంటి కల, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మారు పేర్లు, పని స్థలాల్లో, నివాస ప్రాంతాల్లో సమస్య పరిష్కారానికి దశల వారి ఆందోళన భాగంగా 11 నా మైన్స్ డిపార్ట్మెంట్లలో బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు సింగరేణి కాలరీస్ ఎంప్లాయి స్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు వల్లూరు వెంకటరత్నం మాచారపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో సింగరేణి కార్మికులు ఓటు వేసి మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దలశ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సిఐటియు సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు, ఏఐసిఎఫ్ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు ముత్యాల సుమన్, నల్లెల విల్సన్, రైతు సంఘం మండల అధ్యక్షులు బొల్లం రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నైనారపు నాగేశ్వరరావు ముజఫర్, కిరణ్, రాములు సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.